నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

1

సోమవారం | జులై 22. 2024 | www.navatelangana.com

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



గురుపౌర్ణమి సందర్భంగా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని సాయిబాబా టెంపుల్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి టెంపుల్ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, దేవాదాయ శాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ మహేంద్ర కుమార్, డిఎస్పి శివరాంరెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఆలయ నిర్వాహకులు రమణమూర్తి, ఇమ్మడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఐకేపీ, వీఓఏల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-పెద్దవూర



తెలంగాణ ప్రభుత్వం ఈ నెలలో జరుపబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఐకేపీ, వీఓఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం నాగార్జునలోని బుద్ధవనాలలో ధర్మ చక్ర పరివర్తన్ దివస్ సందర్భంగా సాగర్‌కు వచ్చిన సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి, తెలంగాణ పర్యాటక డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డికి సీఐటీయు, వీఏఓల జిల్లా అధ్యక్షులు చిలుములదుర్గయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర మండల వీఓఏల సహాయ కార్యదర్శి తరి భిక్షమయ్య, మేడారం సత్యనారాయణ, రమావత్ బికోజినాయక్, వల్లపు రాజేశ్వరి, జటావత్ సరోజ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకతే పాలనాధికారి ప్రధాన ధ్యేయం

- అధికారుల్లో జవాబుదారీతనం పెంచుతున్న కలెక్టర్
- ప్రజావాణితో సమస్యల పరిష్కారానికి చొరవ
- ఆకస్మిక తనిఖీలతో ప్రతి ఉద్యోగికి బాధ్యతల నివృత్తి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా సి నారాయణరెడ్డి బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల్లోనే పాలనలో ప్రత్యేకతను చూపించారు. జిల్లాలో విస్తృతంగా తనిఖీలు చేస్తూ అధికారుల్లో జవాబుదారీతనం పెంచుతున్నారు. సమయానికి కార్యాలయానికి వస్తూ అక్కడ పనిచేస్తున్న సిబ్బందినీ అప్రమత్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేస్తూ అక్కడివారితో మమేకమై భరోసా కల్పిస్తున్నారు. అధికారిగా చేయాల్సిన పనులను తప్పకుండా చేస్తానని నమ్మకం కల్పిస్తున్నారు. మొదటి సమీక్ష సమావేశంలోనే ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. వారిచ్చిన సలహాలు, సూచనలు స్వీకరిస్తూనే అధికారులుగా తామేం చేయాలో దిశానిర్దేశం చేస్తున్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి అన్ని శాఖల అధికారులు కలిసి సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ధరణిపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనిచేసే అధికారులను ప్రోత్సహిస్తామని పనిచేయని అధికారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు.

ఆకస్మిక తనిఖీలు.. ఐదుగురు సస్పెన్షన్

కలెక్టర్ విధి నిర్వహణలో ముక్కుసూటిగా వ్యవహరిస్తూ ముందుకెళ్తున్నారు. గత నెల 16వ తేదీన విధుల్లో చేరిన నాటినుండి తనదైన శైలిలో అధికార, రోజువారి పాలనలో వినూత్నంగా వ్యవహరిస్తూ దూకుడు ప్రదర్శిస్తున్నారు. గడిచిన నెలనర రోజుల్లోనే తన మార్కును చూపించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల తక్షణ పరిష్కారం కోసం అధికారులకు ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇవ్వడంతో పాటు రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాలను పక్కాగా అమలు చేస్తున్నారు. బాధ్యతలు చేపట్టిన మూడు రోజులకే జూన్ 19న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసి రోగుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరు వార్డ్ బాయ్ లను సస్పెండ్ చేశారు. వైద్యులు సమయపాలన పాటించాలని ఆదేశించారు.



విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పై ప్రజలకు మెరుగైన సేవలు అందించే ఉద్దేశంతో వారానికి రెండు రోజులు అధికారులు పర్యవేక్షణ ఏర్పాటు చేశారు.ఆ సమయంలో ఇది నచ్చని కొంతమంది వైద్యులు నిరసన చేపట్టినా ఆ సమస్యకు పరిష్కారాన్ని చూపిస్తూ సద్దుమనిగేల చేశారు. జూలై 11వ తేదీన తిప్పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన సమయంలో అనధికారికంగా విధులకు గైర్హాజరైన ఫార్మసిస్ట్ పై చర్యలు



తీసుకోవాలని సూచించడంతో డీఎంహెచ్ఓ ఫార్మసిస్ట్ ను సస్పెండ్ చేశారు. జూలై 19వ తేదీన హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరైన సీనియర్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేశారు. 20వ తేదీన జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ మూడు రోజులుగా అనాధికారికంగా విధులకు గైర్హాజరవుతున్న వ్యవసాయ శాఖ పాలన అధికారి (ఎఓ)ను సస్పెండ్ చేశారు.

కలెక్టరేట్‌కు వెళ్లినా.. తనిఖీలకు వెళ్లినా

కలెక్టర్ నారాయణ రెడ్డి భిన్నమైనపనితీరును ప్రదర్శిస్తున్నారు. కలెక్టరేట్‌కు వెళ్లినా, ఇతర కార్యాలయాలకు తనిఖీలకు వెళ్లినా ఉన్నతాధికారిననే గర్వాన్ని ఏ మాత్రం ప్రదర్శించడం లేదు. అక్కడున్న సమస్యలకు పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తున్నారు. విద్య, వైద్యంపై ప్రధానంగా దృష్టి సారించి అనేక మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. కలెక్టరేట్ లో సైతం సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రతీ ఒక్కరినీ కలుస్తూ ఓర్పుగా సమాధానం చెబుతున్నారు. నల్లగొండ జిల్లాలో తన మార్కు పాలనగా అడుగులు వేస్తున్నారు.

వీటిపై మరింత దృష్టి అవసరం..

జిల్లాలో ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న ధరణితో సమస్యలపై కలెక్టర్ మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని జిల్లా ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా అనేక రకాలైన భూ సమస్యలు కూడా కుప్పలుతెప్పలుగా పేరుకుపోయాయి. కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను కాపాల్సిన బాధ్యత కూడా ఉంది. గత ప్రభుత్వ హయాంలో భూములకు సంబంధించి అనేక అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయి. వాటన్నింటినీ పరిష్కరించాల్సిన బాధ్యత కలెక్టర్ పైనే ఉంది. ఇవే కాకుండా వివిధ శాఖల్లో అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. వారిపై కూడా దృష్టిపెట్టి పాలనను గాడిలో పెట్టాలి. కొత్త ప్రభుత్వం, జిల్లాకు కొత్త పాలనాధికారిపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్న వాస్తవాన్ని గమనించాలి.

టాస్క్ ఫోర్స్ బృందాలు ఏమయ్యాయి..అసలు పని చేస్తున్నాయా ?

గతంలో జిల్లాలో పనిచేసిన కలెక్టర్లు టాస్క్ ఫోర్స్‌ను ఉపయోగించి అనేక ప్రదేశాలలోని అవినీతిని బయటకు తీశారు. దాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకున్నట్లయితే ప్రజలకు సరైన సమయంలో సేవలు అందటమే కాకుండా అవినీతి నిర్మూలన జరిగే అవకాశం ఉందని సంఘసంస్కర్తలు, రిటైర్డ్ ఆఫీసర్లు పేర్కొంటున్నారు. ఉన్నత స్థాయి అధికారులకు ఈ సమాచారాన్ని చేరవేసినప్పుడు తప్పుచేసే అధికారులు భయపడే అవకాశం ఉంటుంది. తప్పు చేయడానికి వెనకడుగు వేసే అవకాశం ఉంది. అప్పుడు ప్రజలకు అన్ని సేవలు అందుబాటులో ఉంటాయి. అవినీతి అనేదానికి తావు ఉండకుండా ఉంటుంది. అవినీతి, అక్రమాలు జరగకుండా ఉండాలంటే టాస్క్ ఫోర్స్ బృందాలు పనిచేయాలి. టాస్క్ ఫోర్స్ బృందాలు అసలు ఏమయ్యాయి? ఉంటే పని చేస్తున్నాయా అని జిల్లా ప్రజలు, సంఘసంస్కర్తలు, విద్యావేత్తలు, విశ్రాంతి ఉన్నత ఉద్యోగులు, ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఇకనైనా మరి టాస్క్ ఫోర్స్ పనిచేస్తుందేమో వేచి చూద్దాం.

ప్రాజెక్టులను పరిశీలించనున్న సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-నాంపల్లి



డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న నాంపల్లి మండలంలోని కిష్టరాయన్‌పల్లి ప్రాజెక్టు మర్రిగూడ మండలపరిధిలోని చర్లగూడెం ప్రాజెక్టు పనులను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డిలు ఈనెల 23న సందర్శించి పనులను పరిశీలించనున్నారని ఆ పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి తెలిపారు. ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కిష్టారాయన్‌పల్లి, చర్లగూడెం ప్రాజెక్టులకు ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి త్వరిత కట్టన పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ ప్రాజెక్టులపై మునుగోడు శాసనసభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి అధిక నిధులు తీసుకువచ్చి పనులు పూర్తిచేసి ఈ ప్రాంతాన్ని సశ్యామలం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, వార్షికోత్సవ కమిటీ లింగం పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమ పథకాల అమలు

- రుణమాఫీ కింద 32 వేల కోట్లు రైతు ఖాతాలో జమ
- రామగిరి దేవాలయ అభివృద్ధికి కృషి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, రుణమాఫీ కింద రైతు ఖాతాలో 32 వేల కోట్ల రూపాయలను జమ చేసినట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం గురుపూర్ణిమ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్ర ప్రజలకు, నల్గొండ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. గురుపూర్ణిమ ను పురస్కరించుకొని ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరిలో ఉన్న సాయిబాబా దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రామగిరి దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, భక్తులకు అవసరమైన మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ కమిటీ చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. నల్గొండ జిల్లా తో పాటు, నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటిసి, ఇతర ప్రజాప్రతినిధులు, ఆర్డఓ రవి, డిఎస్పి శివరాంరెడ్డి, స్థానిక తహసిల్దర్ శ్రీనివాస్ తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

ప్రజలే కేంద్ర బిందువుగా సాహిత్యం ఉండాలి

- తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటుకోజ్వల ఆనందాచారి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ప్రజలే కేంద్ర బిందువుగా సాహిత్యం ఉండాలని ప్రజాకవులు, రచయితలు అందుకోసమే పనిచేయాలని తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటుకోజ్వల ఆనందాచారి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ భవనంలో తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ సాహితి కన్వీనర్ కుకుడాల గోవర్ధన్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచీకరణ దాటికి కుదేలవుతున్న స్థానిక కళలు, భాషలు, సంస్కృతుల కాపాడుకోవడంలో కవులు, రచయితల, పాత్ర కీలకమని అన్నారు. ప్రజల మధ్య ఉన్న వివక్షతలతో పాటు వాటికి కారణమైన పరిస్థితులను వెలికి, వాటికి పరిష్కారాలను సూచించడంలో సాహిత్యం ప్రధాన ఆయుధంగా ఉండాలని అన్నారు. నాగార్జున డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ అభ్యుదయ సాహిత్యాన్ని అందిస్తూ శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందించే విధంగా కవిత్వం ఉండాలని కవి ఆలోచనలు నూతన సమాజం అభివృద్ధి దిశలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ బాలసాహితీవేత్త పుప్పాల కృష్ణమూర్తి, కవి రచయిత సా హిత్య విమర్శకులు ఏభూసి నరసింహ, బండారు శంకర్, న్యాయవాది ఎన్. భీమార్జున్ రెడ్డి, యువ కవి బూరుగు గోపికృష్ణ, కవి రచయితలు గేర నరసింహ,పగిడిపాటి నరసింహ, డాక్టర్ మహమ్మద్ హసేన, రఘువరన్, డాక్టర్ జార్జి మాడుగుల పాల్గొన్నారు.

సాహిత్య కమిటీ ఎన్నిక...

ఉమ్మడి నల్గొండ జిల్లా తెలంగాణ సాహితీ కమిటీని ప్రకటించారు. గౌరవాధ్యక్షులుగా డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, అధ్యక్షులు కుకుడాల గోవర్దన్, ఉపాధ్యక్షులు పుప్పాల కృష్ణమూర్తి, బూరుగు గోపి కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎండి. హసేన, సహాయ కార్యదర్శులు బండారు శంకర్, మట్టయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి పగిడిపాటి నరసింహ, కోశాధికారి ఉప్పలయ్య, కార్యవర్గ సభ్యులుగా బాసరాజు యాదగిరి, జార్జి, సైదులు, గేర నరసింహ ఎన్నికయ్యారు.





నిరుద్యోగ సమస్యపై బీజేపీ మాట్లాడడం హాస్యాస్పదం

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్



దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వరంగసంస్థలను ప్రయివేట్‌రంగానికి అప్పగిస్తూ లక్షలాదిమంది ఉద్యోగులను నిరుద్యోగులుగా మార్చిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఆ పార్టీ మండల నిర్మాణ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పోరేట్ రంగానికి వత్తాసు పలుకుతూ లక్షలాదిమంది కుటుంబాలను రోడ్డుపాలు చేశారని ఎద్దేవా చేశారు. కానీ ఆ విషయాన్ని విస్మరించి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణలో నిరుద్యోగం పెరిగిందని, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని మాట్లాడడం ఆయన వివేకానికే వదిలిపెడుతున్నామన్నారు. పదేండ్లుగా పరిపాలించిన కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి కేవలం కాళేశ్వరం ప్రాజెక్టును చూపెట్టి ఇదే అభివృద్ధి అని ప్రజలను మభ్య పెట్టారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాటసమితి నియోజకవర్గ కన్వీనర్ వల్లంపట్ల వెంకన్న, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మహమ్మద్ సయీద్, ఏఐటీయూసీ నాయకురాలు బంటురాజేశ్వరి, దాసర్ల దుర్గమ్మ, ఎర్రబోతుపద్మ, ఎస్‌కె షమీమ్, రేణుక, రహిమా, సుజాత, రామలింగం, యాదగిరి, భిక్షం, వల్లంపట్లశ్యామ్ పాల్గొన్నారు.

రైతుబీమాకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కేతెపల్లి

2024 సంవత్సరానికి సంబంధించి రైతు బీమా కోసం దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి బి పురుషోత్తం తెలిపారు. కేతపల్లిలో ఆదివారం పత్రిక ప్రకటనలో చెప్పారు. 28 జూన్ 2024 నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చి, ఆధార్ కార్డు ప్రకారం 14 ఆగస్టు 1965 నుండి 14 ఆగస్టు 2006 సంవత్సరాల మధ్య జన్మించి, 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసులో ఉన్న రైతులు అందరు కూడ కేతేపల్లి, భీమారం, ఇప్పలగూడెం గ్రామాలలో ఉన్న రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి మీ యొక్క దరఖాస్తులను స్వయంగా పట్టాదారు (రైతు)వచ్చి దరఖాస్తు చేసుకోవాలి అని అన్నారు. వ్యవసాయ గతంలో రైతు బీమా చేయించుకొని నామిని మార్చుకో తలచిన వారు కూడా స్వయంగా వచ్చి తమ దరఖాస్తులు అందచేయాలని చెప్పారు. రైతుభీమా కొరకు కావలసిన పత్రాలు.రైతు పట్టాదారు పాస్ పుస్తకం భీమా చేయించుకొనే రైతు ఆధార్ కార్డు నామినీ ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలి అని చెప్పారు. భీమా చేయించుకొనే రైతు తప్పనిసరిగా రావాలని అన్నారు.గడువు తేది. 05 ఆగస్టు 2024 వరకు ఉన్నదని చెప్పారు. రైతు రుణమాఫీ 2024. ఒక లక్ష రూపాయల లోపు రుణమాఫీకి అర్హత కలిగి ఉండి ఇప్పటివరకు మాఫీ కాని రైతులు, నేడు మండల స్థాయిలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి గారిని సంప్రదించి తమయొక్క సందేహాలను పరిష్కరించు కోవాలని అన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమపథకాలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కాంగ్రెస్ ప్రభుత్వం తోనే తెలంగాణ రాష్ట్రంలో రైతులకు, పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. రైతు రుణమాఫీ సంబురాల్లో ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలో రైతుల ట్రాక్టర్ల ర్యాలీ రోడ్ షో కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పరిపాలనలో పేదలకు సంక్షేమపథకాలు ప్రవేశపెట్టకుండా రాష్ట్ర సంపదను దోచుకొని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల ముందు పేద ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ, గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూపాయలకే వంట గ్యాసు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఆరోగ్యశ్రీ పది లక్షల రూపాయలు చేయడం జరిగిందన్నారు.గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా దేవరకొండ నియోజకవర్గంలో ఆగిపోయినటువంటి డిండి, నక్కలగండి, ఎత్తిపోతల పెండ్లిపాకుల ప్రాజెక్టు నిర్మాణపనులను మూడేండ్లలో పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. కొద్ది రోజుల్లోనే రైతుబంధు పథకం కింద ప్రతి రైతుకు ఒక్కో ఎకరానికి రూ.7,500 చొప్పున సంవత్సరానికి ఏడాదికి రూ.15వేలు అందిస్తామన్నారు.ఆగస్టు 15వ తేదీ లోపు ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహ,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దూదిపాల శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, మాజీ చైర్మెన్ నాయిని మాధవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సిరాజ్‌ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్‌రెడ్డి మాజీ వైస్‌ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, పసునూరి యుగంధర్‌రెడ్డి, బొడ్డుపల్లి సైదులు, కైసర్ ఖాన్ పాల్గొన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్



గురు పౌర్ణమి పురస్కరించుకొని స్థానిక ఐశ్వర్య సాయి మందిరంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ బోల్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్‌లు గాజుల సుకన్య శ్రీనివాస్, చౌగోని అఖిల లక్ష్మణ్, యాసారపు లక్ష్మి, ట్రస్ట్ చైర్మన్ వనమా వెంకటేశ్వర్లు, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, ట్రస్ట్ కోశాధికారి ఉప్పల వెంకటరమణ, ఉపాధ్యక్షులు తోనుపునూరి శ్రీనివాసులు, గట్టు శ్యామ్ సుందర్, సహా కార్యదర్శులు తోనుపునూరి రాంబాబు, వలిసెట్టి స్వప్న, బాణాల రామ్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు నోముల గోవిందరాజులు, బండారు వేణుగోపాలు, ట్రస్ట్ సభ్యులు కూరెళ్ల శ్రీనివాసు పాల్గొన్నారు.

మిర్యాలగూడరూరల్ : గురు పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని మిర్యాలగూడ రైల్వేకాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి హారతితో ప్రారంభించి శ్రీనాగసాయి, దత్తాత్రేయుడి విగ్రహాలకు పంచామృత అభిషేకాలు జరిపారు. పట్టణంలోని హనుమాన్‌పేట సాయిబాబా మందిరంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పూజలో పాల్గొన్నారు.మధ్యాహ్న హారతి అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గుండా శ్రీనివాస్.. ఉపాధ్యక్షులు ప్రతాప్ ,కార్యదర్శులు నరేందర్, మట్టయ్య, సోమన్న, జగన్నాధరావు, జానకిరాముడు, శ్రీనివాసబాబు,రవి, నాగన్న, విక్రం, వెంకన్న, విజయ్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



గుర్తుతెలియని వాహనం బైకును ఢీ కొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందగా,మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై కోన మేకల వారి గూడె స్టేజి వద్ద ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. గుడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాగర్ తిరుమలగిరి మండలంలోని అల్వాల గ్రామానికి చెందిన లింగం యాదయ్య కుమారుడు కొండల్ పెద్దవూర మండలంలోని పులిచెర్ల గ్రామానికి రెండు రోజుల కింద మొహర్రం పండుగకు బంధువుల ఇంటికి వచ్చిన అతడు తన బావమరిదితో కలసి ఆదివారం అంగడిపేటకు వచ్చి వెళ్తుండగా ప్రమాదంలో కొండల్(19) మృతి చెందిగా అజయ్‌కు తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్స నిమిత్తం 108 వాహనంలో దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బస్సు ఢీకొన్నట్లు గుడిపల్లి పోలీసులు అనుమానిస్తున్నారు. దీనిపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా కాళికామాత బోనాల పండుగ

నవతెలంగాణ-నకిరేకల్



శ్రీ స్వయంభు కాళికామాత బోనాల పండుగ వేడుకలు ఆదివారం నకిరేకల్ పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, డీసీఎంఎస్ చైర్మన్ బోల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, స్థానిక కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు పల్లె విజయ్, కందాల బిక్షం రెడ్డి, కాళికామాత దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మదేవర శంకర్, శివాలయం చైర్మన్ ఉప్పల రమేష్, ఆలయ చైర్మన్ ఎల్లపు రెడ్డి యాదగిరి రెడ్డి, కందల నారాయణరెడ్డి, దికొండ ప్రకాష్, కొండేటి శ్రీను పరమేష్, పగిళ్ల వెంకన్న, యాదయ్య, యాదగిరి, శ్రీనివాస్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

కౌలురైతు కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-నకిరేకల్



అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న కౌలురైతు కుటుంబానికి నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ నిత్యవసరాలు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటు కున్నారు. మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల కేంద్రానికి చెందిన కౌలు రైతు దడువాయి పరమేశ్వర్ కొద్ది రోజుల క్రితం అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నారు. పేదరికంతో తినడానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి నాలుగు నెలలకు సరిపడు నిత్యవసరాలను మృతుని భార్య శంకరమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధి కర్నాటి నరేష్, పులిరాజు, పోచయ్య పాల్గొన్నారు.

నకిరేకల్: మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పెరుమాళ్ళ వెంకటయ్య గుండె పోటుతో మృతి చెందారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు అర్పించారు. దహన సంస్కారాలు నిమిత్తం రూ. 5వేలు ఆర్థిక సహాయం చేశారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ బచ్చుపల్లి పద్మ, గుండాల సోమయ్య, గుండాల నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బచ్చుపల్లి మునీందర్ రావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ బాధ్యులు పూల శ్రీకాంత్, లక్ష్మయ్య, నాగయ్య, కోప్పు సైదులు, నరేష్, నరేందర్ పాల్గొన్నారు.


మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డ్ అధ్యక్షుడు ఆవిరిల జనార్ధన్ అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శించారు. అనంతరం ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

నీటిపారుదల శాఖ కార్పొరేషన్ చైర్మెన్‌కు సన్మానం



నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్పొరేషన్ చైర్మెన్‌గా మువ్వ విజయ్ బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పదవి స్వీకార కార్యక్రమానికి హాజరై చైర్మెన్‌ను శాలువాతో సత్కరించి పూల బుకే అందజేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.

చిన్నారులను ఆశీర్వదించిన మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన కోమటిరెడ్డి కృష్ణారెడ్డి కుమార్తె, కుమారునిల ఆదివారం. మండల కేంద్రంలో జరిగిన నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మరియు సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ మండల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
సోమవారం | జులై 22, 2024 | www.navatelangana.com

గుట్కాల పట్టివేత



నవతెలంగాణ-మఠంపల్లి

మండల కేంద్రంలో శనివారం రాత్రి పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఆంధ్రలోని పిడుగురాళ్ల నుండి నేరేడుచర్ల కు ద్విచక్ర వాహనం పై నిషేధిత గుట్కాలు తరలిస్తుండగా పట్టుకున్నట్టు ఎస్సై రామాంజనేయులు ఆదివారం తెలిపారు. ఎస్సై తెలిపారు ప్రకారం 50వేల విలువ గల నిషేధిత గుట్కాలను తరలిస్తున్న నేరేడుచర్లకు చెందిన పాన్ షాప్ యజమాని షేక్ నజీర్‌ను జానపాడు క్రాస్ రోడ్లో పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

మృతుని కుటుంబానికి స్నేహితులు ఆర్థిక సాయం

నవతెలంగాణ-అర్వపల్లి



జాజిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన తమ తోటి మిత్రుడు మోత్కూరు శివప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఆ బ్యాచ్‌కు చెందిన అతని స్నేహితులు ఆదివారం అర్వపల్లి అతని కుటుంబంకులను పరామర్శించి అతని భార్య మోత్కూరి ప్రణతికి రూ.27,100 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో యోగా ఆచార్య డాక్టర్ పగిళ్ల సైదులు, ధర్మవరపు వెంకన్న దారం నాగరాజు దాసరి సోమయ్య పెద్ది శ్రీనివాసు దడిపల్లి వెంకట్ మీల శ్రీనివాసు ఏలి వెంకటేశ్వర్లు మోత్కూరి హరిబాబు రామస్వామి వీరయ్య కుంకుడు పాలు రవీందర్ అర్చకులు మోత్కూరు రాజు శర్మ వెంకన్న శర్మలు ఉన్నారు.

రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలి

- 2018 డిసెంబర్ 12 గడువు లేకుండా రుణమాఫీ చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

రైతు రుణమాఫీలో రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత పదిహేను సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయలేదని రైతు కుటుంబం గుర్తింపు కి ఆహార భద్రత కార్డు క్రైటీరియాగా తీసుకోవటం సరైంది కాదని వెంటనే నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ నిబంధనలు వలన అనేక మంది రైతులు రుణమాఫీకి అర్హత కోల్పోతారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయలేదని, ఈ పది సంవత్సరాలలో వివాహం అయ్యి వేరే కుటుంబాలుగా ఉంటూ వ్యవసాయం చేస్తున్న యువ రైతులకు బ్యాంకుల్లో రుణాలు ఉన్న రద్దు అయ్యే పరిస్థితి లేదని వెంటనే రేషన్ కార్డు నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు. పట్టాదార్ పాస్ పుస్తకం కలిగిన రైతులకు రుణమాఫీ అంటే ధరణి పాసుపుస్తకాలు కంటే ముందు చేతి రాత పహణీ నకల, మీ పహణీ ద్వారా రుణాలు తీసుకున్న రైతులకు వర్తించకుండా పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్నా రైతు కుటుంబాల వారసులకి ధరణి పాస్ పుస్తకాలు మంజూరు కాక పెండింగ్లో ఉన్నాయని అలాంటి రైతులకు కూడా రుణమాఫీ వర్తించే అవకాశం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.2014 సంవత్సరం నుంచి కేసిఆర్ ప్రభుత్వం రెండు దఫాలుగా అమలు చేసిన రుణమాఫీ కాకుండా రైతులు ఇంకా ఉన్నారని ఆ రైతులు బ్యాంకు రుణాలు 2018 డిసెంబర్ 12 గడువు లేకుండా రైతు రుణమాఫీ వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జీవోలో పేర్కొన్న నిబంధనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించి బ్యాంకులో అప్పు ఉన్న రైతులందరూ రుణమాఫీ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు.



పలు దొంగతనాలు చేసిన కేసులో నిందితుడు అరెస్ట్

- విలాసాలకు డబ్బులు లేక దొంగతనాలు : డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో పలు దొంగతనాలు చేసిన కేసులో నిందితున్ని ఆదివారం పట్టణంలోని బంగారు దుకాణాల బజార్లో అరెస్టు చేసినట్టు డీఎస్పీ శ్రీధర్ రెడ్డి తెలిపారు. టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శ్రీధర్ రెడ్డి కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం మామకన్ను గ్రామానికి చెందిన అలియాస్ అఫ్రోజ్ అలియాస్ అప్పు. అను వ్యక్తి తన చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో తన బాబాయి వద్ద పెరిగినాడు ఇతనికి తన స్నేహితుల ద్వారా తాగడం, ఆవారాగా తిరగడం బెట్టింగులు అలవాటు అయ్యి తన విలాసాలకు డబ్బులు లేక దొంగతనాలు చేయడం అలవాటు చేసుకుని దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చినాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పోలీస్ స్టేషన్ పరిధిలో 6 ఇండ్లలో, కోదాడ పట్టణంలో మూడు ఇండ్లలో తాళాలు పగలగొట్టి బంగారు, వెండి వస్తువులు దొంగలించినాడు. ఆ బంగారు వెండి వస్తువులను అమ్ముటకు ఆదివారం నాడు పట్టణంలోని బంగారు దుకాణాల బజారు నందు పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో పట్టుబడినాడు. ఆ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్కు పంపించినట్లు తెలిపారు. అతని వద్ద నుండి 16 గ్రాముల బంగారు ఆభరణాలు 100 గ్రాముల వెండి వస్తువులు 50 గ్రాముల బంగారు ఆభరణాలు 33 గ్రాముల బంగారు ఆభరణాలు పాల్వంచ కేసులు ఒక కేజీ 400 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు వీటి విలువ మొత్తం సుమారు 8 లక్షల 35 వేల రూపాయల వరకు ఉంటుంది అని తెలిపారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని బాలాజీ గ్రాండ్ హోటల్‌లో సరస్వతి విద్యాలయ ఉన్నత పాఠశాల 2001-02 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. స్నేహితుల కలయిక మధురం అయితే ఆత్మీయ పలకరింపు సుమనోహరం అనుకునే విధంగా విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకొని పాత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. 33 సంవత్సరాల తర్వాత స్నేహితులు ఒకరికొకరు కలుసుకోవడంతో యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబోధన నేర్పి ఉన్నత స్థితికి పాటుపడిన గురువులను పూజించుకొని శాలువాలతో మెమొంటోలతో సన్మానించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ బాల్య విద్యాభ్యాసం ఎంతో విలువైందని దాన్ని సక్రమమైన మార్గంలో నడిపినట్లయితే భవిష్యత్తు అంతా ఉన్నతంగా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో గురువులు బ్రహ్మయ్య గురూజీ, మధుసూదన్ రెడ్డి ,శేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, లచ్చిరెడ్డి, మురళీకృష్ణ, విక్రమ్ రెడ్డి, అశోక్ రెడ్డి, భాను, వెంకన్న, సైదులు తో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సాంకేతికత ముందంజతో సత్వర రుణాలు

- ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ ఉపేంద్ర భాస్కర్



నవతెలంగాణ-సూర్యాపేట

చిన్న, మధ్య తరవ్యాపార, పారిశ్రామిక అవసరాలకు కోసం ఇప్పుడు అత్యాధునిక సాంకేతిక వెసులుబాటుతో రోజుల తరబడి ఎక్కువ డాక్యుమెంటేషన్ శ్రమ లేకుండా కేవలం కొన్ని ప్రాథమిక పత్రాలతోనే అర్థగంటలో రుణాలు మంజూరు చేయనున్నట్లు ఎస్‌బిఐ సూర్యాపేట రీజినల్ మేనేజర్ ఉపేంద్ర భాస్కర్ తెలిపారు. ఆదివారం స్థానిక పాత బస్టాండ్ సమీపాన గల ఎస్‌బిఐ బ్రాంచ్‌లో జరిగిన వ్యాపార రుణాల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సురేష్ కుమార్, బ్రాంచ్ చీఫ్ మేనేజర్ మోహన్ కుమార్ పలువురు వ్యాపారుల సలహాలు, సూచనలు తీసుకోవడంతో పాటు వారి సందేహాలకు సమాధానం చెప్పారు. సాంకేతిక వినియోగం అందరికీ అర్థమయ్యేలా సమావేశంలో భాగంగానే ఆరుగురి కష్టమర్ల డాక్యుమెంటేషన్ లని వేగవంతమైన సరికొత్త బి.ఆర్.ఇ విధానంలో పరిశీలించి వారికి అక్కడికి అక్కడే లోన్ అప్రూవల్ చేశారు. కొత్తగా వ్యాపారాలు పెట్టే ఉత్సాహవంతులు స్టాండ్ ఆఫ్ ఇండియా, ముద్ర లోన్లని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. వీటితోపాటు సూర్య ఘర్ స్కీమ్, కారు, గృహ, వ్యక్తిగత రుణాలు తక్కువ వడ్డీకే అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత విభాగం వారు, మార్కెట్ కమిషన్ ఏజెంట్లు, మెడికల్ ఏజెన్సీ సంఘం, బియ్యం వ్యాపారుల సంఘం, ఇతర వ్యాపార ప్రముఖులు సూర్యాపేటలోని అన్ని బ్రాంచ్ లా చీఫ్ మేనేజర్లు, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.



కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలి

- తెలంగాణ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ ఎం.రాంబాబు

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు విధానం రద్దుచేసి వివిధ శాఖలలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను, కార్మికులను బడ్జెట్ సమావేశాల సమయంలో క్రమబద్ధీకరణ చేయాలని తెలంగాణ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ యం. రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయం లో జరిగిన కాంట్రాక్ట్ ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుదీర్ఘ కాలంగా కాంట్రాక్ట్ విధానంలో పని చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వకాలంలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని పలు మార్లు విజ్ఞప్తులు, ఆందోళనలను పెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. కాని ప్రభుత్వం వారి సమస్య ను పరిష్కారం చేయలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రెగ్యులర్ చేస్తుందనే ఆశతో ఉద్యోగులు, కార్మికులు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా కాలయాపన చేయకుండా వెంటనే వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లు ఔట్ సోర్సింగ్ కార్మికులకు భవిష్య నిధి కి తమ వాటా చెల్లించటం లో పారదర్శకత పాటించటం లేదన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యం కావాలని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మా ది వెంకటేశ్వర్లు, శ్రామిక మహిళా కన్వీనర్ సిహెచ్. యాకలక్ష్మి, శేఖర్, సాయికుమార్, నాగరాజు, గిరిబాబు, పద్మ, గీత పాల్గొన్నారు.

రైతుబీమా దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నేరేడుచర్ల

అర్హులైన రైతులు రైతు బీమా 2024 పాలసీకి దరఖాస్తు చేసుకోవాలని నేరేడుచర్ల మండలం వ్యవసాయ అధికారి జావిద్ పత్రికా ప్రకటనలో కోరారు. 28.06 2024 తేదీ వరకు కొత్తగా పట్టా దార్ పాస్ పుస్తకం గల రైతులు ఇది వరకు నమోదు చేసుకొని రైతులు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు నామిని ఆధార్ కార్డు జిరాక్స్ దరఖాస్తు ఫారం నింపి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు జులై 30, కొత్తగా వచ్చిన పాస్ పుస్తకం కలిగిన వారు ఆగస్టు 4 వరకు అందివ్వాలని ఆయా దరఖాస్తులను పరిశీలించి కంప్యూటరింగ్ చేస్తామన్నారు. చివరి తేదీ నాడు దరఖాస్తు ఇచ్చినట్లయితే వెరిఫై చేసుకోవడం కష్టం అవుతుంది. రైతులందరూ కూడా జులై 30, కొత్తగా వచ్చిన పాస్ పుస్తకం వాళ్లకి ఆగస్టు 4 తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గతంలో రైతు బీమా కు దరఖాస్తు చేసుకున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోనవసరం లేదు అన్నారు. ఈ పథకానికి ఆధార్‌కార్డులో గల వయస్సు ప్రకారం 18 నుండి 59 సంవత్సరాల గల రైతులు అర్హులనీ ఆధార్ కార్డులో ఆగస్టు 14-1965 నుండి ఆగస్టు 14-2006 లోపు పుట్టిన తేదీ ఉన్న రైతులు మాత్రమే అర్హులు అని చెప్పారు. రైతే స్వయంగా వచ్చి తన దరఖాస్తును వ్యవసాయ అధికారుల ముందు సంతకం పెట్టి ఇవ్వవలెను. నామినీ గా పెట్టుకునే వాళ్ళ ఆధార్ కార్డు వారి యొక్క ఫోన్ నెంబర్లు అదేవిధంగా పట్టాదారునికి నామినికి మధ్య గల సంబంధాన్ని క్లుప్తంగా దరఖాస్తులో వివరించాలన్నారు.



కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకురాలు, హుజూర్నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ చల్ల శ్రీలత రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో 17 పార్లమెంటు స్థానాలకు 8 స్థానాల గెలిపించిన రాష్ట్ర ప్రజలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు కాంగ్రెస్ అమలు చేస్తాను అన్న హామీలు తెల్ల రేషన్ కార్డులు జారి ఆయుష్మాన్ భారత్ ఫీజు రియంబర్స్మెంట్ రైతుబంధు నిరుద్యోగ భృతి జాబ్ క్యాలెండర్ రెండు లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్ ధరణి ప్రక్షాళన కాలేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి ఫోన్ టాపింగ్ గొర్రెల పంపిణీ స్కాం విద్యుత్ కొనుగోళ్ల అవినీతి తదితరు అంశాలపై బీజేపీ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇంటి రవి గుండా గోపి కంటు నాగరాజు ఎం లక్ష్మణ్ నాగేంద్ర చారి బత్తుల ఉపేందర్ పి నరసింహారావు గోపి నాగేశ్వరరావు విజయ్ బలవంత సింగ్ పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో సుదర్శన హోమం

నవతెలంగాణ-చివ్వెంల

మండల పరిధిలోని ఉండ్రుగొండ గిరిదుర్గంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం సుదర్శన సహిత లక్ష్మీనరసింహ హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ మాన్ కిరణ్ కుమారాచార్యులు, ఆలయ పూజారి కృష్ణమాచార్యుల, ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు జరిపించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు ఇతర జిల్లాల భక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మతల్లి బోనాలు



నవతెలంగాణ-చింతలపాలెం

ఘనంగా గంగమ్మ తల్లి బోనాల పండుగను యాదవులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో ఆదివారం నాడు యాదవులు గంగమ్మ తల్లి బోనాల పండుగ ను డప్పు చప్పుళ్లతో, ఆటపాటలతో, ప్రబండ్లతో ఊరుమొత్తం ఊరుగింపుగా వెళ్లి, గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించి, వేట పోతులను బలిచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మునగ వీరబాబు, మాజీ ఎంపిటిసిలు మహత్యం, శ్రీను, ఊరి పెద్దగొల్ల వెంకయ్య, యాదవులు పుల్లయ్య, రామయ్య కొండలు, సింధు ట్రైలర్, వలరాజు, గోవిందరాజు, యాదవ యువసేన యూత్ సతీష్, శ్రీను, గోపి, రాజు, లింగయ్య, వినోద్, గోపి, మణికంత తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మునగాల

మండల రైతులు రైతు బీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బాణోత్ అనిల్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో కొత్త గా పాస్ పుస్తకం పొందిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకో వాలన్నారు.ఈ ఏడాది జూన్ 28 లోపు కొత్త పాస్ పుస్తకం పొందిన వారు ఆగస్టు 5లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో భీమా లో నామిని మార్పులకు ఈనెల 30లోగా దరఖాస్తులు రెవిన్యూ పరిధిలోని ఎఈవో ల కు అందిం చాలన్నారు.18 సంవత్సరాల నుండి 59వ సంవత్సరంలోపు రై తులు భీమాకు అర్హులన్నారు.

ప్రజాసమస్యలపై మార్నింగ్ వాక్



- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి
- జనం మధ్యలో ఉండే నాయకుడు దామన్న: కొప్పుల వేణారెడ్డి
- చెప్పింది చేసే నాయకుడు: మున్సిపల్ ఫ్లోర్ లీడర్

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజల సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని ప్రారంభించి కొనసాగిస్తున్నామని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ప్రాతినిధ్యం వహిస్తున్న 44వ వార్డు కొత్త బస్టాండ్ వద్ద 5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన డ్రెయినేజీ కాలువను పరిశీలించి స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు మార్నింగ్ వాక్ కార్యాక్రమాన్ని చేపట్టానని పేర్కొన్నారు. ప్రజలకు చేరువగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేసేందుకు ఈ కార్యక్రమం ఉపయోగ పడుతున్నదని తెలిపారు. స్థానికులతో కలియ తిరిగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడం కాకుండా అక్కడికక్కడే కొన్ని సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి మాట్లాడుచూ గతంలో నాయకులు ఎన్నికల సమయంలోనే పట్టణాలకు వస్తే దామన్న మాత్రం నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల సాధనకు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలను అర్హులకు అందించడమే లక్ష్యంగా దామన్న పని చేస్తున్నాడని తెలిపారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్థానిక కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుచూ కోరిన వెంటనే తన వార్డులో 4 సంవత్సరాలనుండి ఉన్న డ్రైనేజీ కాల్వ సమస్య ను పరిష్కరించి ఐదు లక్షల రూపాయలతో స్లాబ్ నిర్మింపజేసిన దామన్న కు ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, కౌన్సిలర్ లు బైరు శైలేందర్, కుంభం రాజేందర్, ఆనంతుల యాదగిరి,చిరివెళ్ల శభరీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్రారర్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



కోదాడ రూరల్..

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో గల సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. మాజీ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జెడ్పీటీసీ కృష్ణకుమారి ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని స్వామివారి వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు నల్లపాటి నరసింహారావు చేతుల మీదుగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముంద్రా రంగారావు, ఏదులాపురం శ్రీనివాసరావు, ముంద్ర రమేష్, శరభేశ్వరరావు, నారాయణ, సుందర్ రావు, బొల్లు రాంబాబు, ఆదినారాయణ, ఆలేటి రాంబాబు,ముంద్రా శ్రీను, గోపయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం..

పట్టణ పరిధిలోని తమ్మర గ్రామంలో సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ఆలయ నిర్వహణ కమతం రాంప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అన్నదాన కార్యక్రమంలో 5000 మందికి పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 19 వార్డ్ కౌన్సిలర్ కొల్ల లక్ష్మి ప్రసన్న కోటిరెడ్డి, కర్రీ సుబ్బారావు, దేవాలయ కమిటీ సిబ్బంది, నిర్వాహకులు పాల్గొన్నారు.

సూర్యాపేట :ప్రతి ఒక్కరూ గురువులకు కృతజ్ఞత చెప్పుకునేందుకు జరుపుకునే పండుగ గురుపూర్ణమి అని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక 18వ వార్డులోని ఇండస్ట్రియల్ ఎస్టేట్లో గల సాయిబాబా మందిరంలో వార్డ్ కౌన్సిలర్ మాలోత్ కమల చంద్రునాయక్ ఆధ్వర్యంలో జరిగిన గురుపూర్ణమి ఉత్సవంలో ఆయన మాట్లాడారు. అనంతరం గురు పౌర్ణమి ఉత్సవంలో పాల్గొని కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేనారెడ్డి తో కలిసి ఆయన స్వామివారి పల్లకిని మోశారు. ఈ సందర్భంగా మందిరంలో ఏలే వేణుగోపాల్, జయమ్మల కుమారులు ఉపేందర్, యామినిలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అలాగే స్థానిక సాయిబాబా దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సాయినాథుని ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల వేనారెడ్డి, పోలేబోయిన నర్సయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట



చిలుకూరు..

చిలుకూరు : మండల కేంద్రంలోని కాలువ ఒడ్డు వద్ద గల ఆంజనేయస్వామి దేవాలయంలో ఉన్న సాయిబాబా విగ్రహానికి ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొత్త సంవత్సరం ఆషాడం శుద్ధ పౌర్ణమి నాడు వచ్చేదే గురు పౌర్ణమిన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వైస్ చైర్మన్ మాధవరపు లక్ష్మయ్య భక్తులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని సాయిబాబా మందిరంలో ఆదివారం ఘనంగా గురు పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. విశేష పూజలు ఆలయ పూజారి రెంటాల సతీష్ శర్మ నిర్వహించారు. అన్నమయ్య భజన మండలి సభ్యులు పాడిన పాటలు భక్తులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సమాజం అధ్యక్షులు త్రిపురమల్ల అంజయ్య ప్రధాన కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వరరావు సహాయ కార్యదర్శి ఆకుల రాము కోశాధికారి టి శేఖర్ కుక్క డప్ రామ్మోహన్ రావుగజ్జి ప్రభాకర్ రావు కొత్త శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 5 లోపు రైతబీమా నమోదు చేసుకోండి

- జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి

వచ్చే ఆగస్టు 5వ తేదీలోగా అర్హులైన రైతులందరూ రైతు బీమా కోసం నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.14 ఆగస్టు 1965 నుండి 14 ఆగస్టు 2006 వరకు పుట్టిన వారై 28 జూన్ 24 లోపు పట్టాదారు పాసు పుస్తకం పొందిన రైతులు అర్హులని తెలిపారు. కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతులు, ఇదివరకు రైతుబీమా నమోదు చేయని రైతులు వారి యొక్క పట్టాదార్ పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, నామిని పేరు, వారి నామిని ఆధార్ కార్డు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి (ఏఈఓ) గ్రామంలోని రైతు వేదికలో అందజేసి రైతు బీమా నమోదు చేయించుకోవాలని కోరారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో ఆదివారం మోటకొండూరు మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన 1991,92 బ్యాచ్‌కు చెందిన ఏడవ తరగతి విద్యార్థులు, పట్టణంలోని ప్రకాష్‌గార్డెన్స్‌లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా అక్కడికి ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ 32 ఏండ్ల తర్వాత మమ్మల్ని గుర్తించి మమ్మల్ని ఇక్కడికి పిలవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఆహ్వానితులను శాలువా, పూలమాలతో సన్మానించారు.మెమెంటోళ్లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు అంతోనిరెడ్డి, ఉపేందర్, స్వర్ణకుమారి,పూర్వ విద్యార్థులు ఉపేంద్రాచారి, అనిత, హైమావతి,బి.రమేశ్, శ్రీనివాస్, కర్ణాకర్ రెడ్డి, అంజిరెడ్డి, వనిత, వేమల, సాజిదాభేగం, భూలక్ష్మి, శోభారాణి, మహేందర్‌రెడ్డి, భిక్షపతి, ఎల్లయ్య స్వామి పాల్గొన్నారు.

27,28వ తేదీల్లో సీఐటీయూ జిల్లా శిక్షణా తరగతులు

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

ఈనెల 27,28వ తేదీల్లో రామన్నపేటలో జరిగే సీఐటీయూ జిల్లా శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని



భువనగిరిలో...

సుందరయ్య భవన్‌లో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా శిక్షణా తరగతుల కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు.కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు లేబర్‌కోడ్‌లను అమలు చేస్తానని మోడీ ప్రభుత్వం చెప్పిందన్నారు.దేశ సహజ వనరులైన బొగ్గు గనులను,దేశ సంపదను అమ్ముతున్నారని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి బొగ్గు గనులను కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసం వేలం వేస్తున్నారని, దీన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కార్మికుల కనీస వేతనం రూ.26 వేలివ్వాలని కోరారు.సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య,మధ్యాహ్న భోజన కార్మికుల వసంత,వరలక్ష్మి,భూలక్ష్మి, వెంకటేశం,కృష్ణ, యాసీన్, ఉమా పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : జూలై 27,28వ తేదీలో రామన్నపేటలో జరిగే సీఐటీయూ జిల్లా క్లాసులకు జయప్రదం చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. యాదగిరిగుట్ట మండలకేంద్రంలో స్థానిక నాయకత్వంతో కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు.అనంతరం



యాదగిరిగుట్టలో..

మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తానని చెప్పిందని,సహజ వనరులైన బొగ్గు బావులను ప్రైవేటీకరణకు పూనుకున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పుప్పాల గణేష్, కొబ్బరికాయల హమాలీ యూనియన్ నాయకులు సుక్క పెద్ద వెంకటయ్య,నగేష్,అనిల్,సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

30న సీపీఐ(ఎం) జిల్లా విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి

- ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు

నవతెలంగాణ-వలిగొండ

ఈనెల జులై 30న వలిగొండ మండలకేంద్రంలోని సాయిగణేష్ ఫంక్షన్ హాల్‌లో జరిగే సీపీఐ(ఎం) జిల్లా విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెలరాజయ్య పిలుపునిచ్చారు. ఆదివారంమండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో బుగ్గ చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు.సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు హాజరవుతున్నారని



తెలిపారు.జిల్లావ్యాప్తంగా ఎంపిక చేసిన 300 మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా స్థానిక సమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట ఈనెల ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహించామన్నారు. స్థానికంగా వచ్చిన సమస్యలపై ఈనెల 23,24వ తేదీల్లో గ్రామ పంచాయతీల వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని,ఈనెల 27వ తేదీన మండల వ్యాప్త సమస్యలపై తహసీల్దార్ కార్యాలయం ముట్టడి నిర్వహించాలని పిలుపునిచ్చారు పార్టీ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములుకావాలని కోరారు.ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు స్థానిక జిల్లా ప్రజాప్రతినిధులు బునాదిగాని కాల్వకు నీరొచ్చే విధంగా తక్షణచర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగిస్వామి, మండల కార్యదర్శివర్గ సభ్యులు పీజీరెడ్డి, మండల కమిటీ సభ్యులు కర్ణకంటి యాదయ్య, బుగ్గచంద్రమౌళి,దుబ్బ లింగం, కవిడే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఎస్జీటీలను రిలీవ్ చేయాలి

- పాఠశాలలో స్కావెంజర్స్‌ను నియమించాలి
- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

బదిలీ అయిన ఎస్జీటీలను రిలీవ్ చేయాలని, పాఠశాలలో స్కావెంజర్స్‌ను నియమించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి డిమాండ్



చేశారు.మండలకేంరదంలో ఆ సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు సంగు వనిత అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎస్ హెచ్‌ఎం పోస్టులు పదివేలకు పెంచి బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీలకు కూడా పదోన్నతులకు అవకాశం కల్పించాలని కోరారు.పదోన్నతులలో లెఫ్టోవర్ కారణంగా మిగిలిన ఖాళీలలో అర్హతలు గల ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాలన్నారు.బదిలీలు పొందిన ఎస్జీటీ ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలన్నారు. అంగన్వాడీలలో మూడవ తరగతి వరకు నిర్వహించాలనే ఆలోచన విరమించుకోవాలని కోరారు. ప్రీప్రైమరీ తరగతులను ప్రాథమిక పాఠశాలలోనే ప్రారంభించాలన్నారు.ముఖ్యమంత్రి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నూతన పెన్షన్ విధానాన్ని సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ఓపిఎస్‌ను కొనసాగించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 4 కరువు భత్యం (డిఏ)లు విడుదల చేయా లన్నారు.పీఆర్సీ కమిటీ రిపోర్టును తెప్పించుకొని సాధ్యమైనంత త్వరలో పీఆర్సీ ప్రకటించాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఆడిట్ రాష్ట్ర కన్వీనర్ జే.యాకయ్య, ప్రధాన కార్యదర్శి మెతుకుసైదులు, రాష్ట్ర కమిటీ సభ్యులు ముక్కెర్ల యాదయ్య, జిల్లా కార్యదర్శులు పి.వెంకట్‌రెడ్డి, పి.సుధర్మారెడ్డి, కె.రవికుమార్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జీవీ.రమణారావు, సభ్యులు జె.కర్నాకర్, పి.సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలి

- జాబితాలో పేర్లు లేకపోవడంతో ఆందోళన గురవుతున్న రైతులు
- రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

అర్హులైన ప్రతి రైతుకు రుణ మాఫీని అమలుచేసి తీరాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం మండలకేంద్రంలో రైతుసంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా రుణమాఫీ చేయడం అభినంద ీనీయమే కానీ అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు.అర్హుల జాబితాలో అర్హత కలిగిన కొందరు రైతుల పేర్లు లేకపోవడంతో రైతులు తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. పరిశీలన చేసి రుణమాఫీకి అర్హత కలిగించాలని డిమాండ్ చేశారు. రూ.లక్ష లోపు రుణం ఉన్న రైతులకు ఇంకా పూర్తి స్థాయిలో రుణాలు మాఫీ కాలేదన్నారు. రీషెడ్యూల్ చేసిన వాటికి ఋణాలు మాఫీ చెయలేమని చెప్పడంతో చాలామంది రైతులు నష్టపోతున్నారు. ఆదార్ కార్డు, పాసుబుక్ లో పేరులో కొంత తప్పుగా ఉన్నా వారి పేర్లు రాలేదని, అప్పు కట్టుకోలేక బ్యాంకుల్లో రిషెడ్యూల్ చెసుకున్నారన్నారు.రూ.2లక్షలకు పైన రుణం ఉన్న రైతులు అందనంగా ఉన్న రుణం పూర్తి స్థాయిలో బ్యాంకుల్లో చెల్లిస్తేనే మాఫీ అనే నిబంధనతో రైతుల్లో ప్రస్తుతం పెట్టుబడులు పెట్టి చేతుల్లో డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తర్వాత కట్టుకునేలా వెసులు బాటు కల్పించాలన్నారు.గ్రామీణప్రాంతాల్లో రైతులు రైతుమిత్ర సంఘాలుగా ఏర్పడి రుణాలు తీసుకున్నారని, వారికి ఇందులో అవకాశం కల్పించలేదన్నారు.వారంతా రైతులేనని రుణ మాఫీకి అవకాశం కల్పించాలన్నారు. రేషన్ కార్డు,



చిన్న ఉద్యోగస్తుల కుటుంబాలకు రుణాలు మాఫీ చెస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు మామిడి వెంకట్‌రెడ్డి, కందుల హనుమంతు, బల్గూరిఅంజయ్య, నాగటిఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది రైతు ప్రభుత్వం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారంగా ఏకకాలంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వంగా నిరూపించుకున్నారని కాంగ్రెస్ దేవలమ్మ నాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు జక్క సుధాకర్‌రెడ్డి అన్నారు.చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ సంబురాలు ఆదివారం ఘనంగా నిర్వహి ంచారు. సీఎం రేవంత్‌రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.ఈ



సందర్భంగా జక్క సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన 8 నెలల్లోనే రైతు రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకుందన్నారు.ఏకకాలంలో రాష్ట్రవ్యాప్తంగా 11.42లక్షల ఉంది రైతులకు రుణమాఫీ చేసిన ఘనత పార్టీ సొంతమన్నారు.రైతుల పక్షాన సీఎంరేవంత్‌రెడ్డికి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి,ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సురుగు శ్రీనివాస్, వరకాంతం జంగారెడ్డి,సురుగు మల్లేష్,బొమ్మ మైసయ్య, రాసాల జంగయ్య, ఆదిమూలం శ్రీనివాస్, పన్నాల రాజిరెడ్డి, బొమ్మ తిరుమల్, బిట్టి రాము, బొమ్మరాములు, బొమ్మ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 5వ తేదీ లోపు రైతుబీమా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఆగస్టు 5వ తేదీలోగా అర్హులైన రైతులందరూ రైతుబీమా కోసం నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తేదీ 14-08-1965 నుండి14-08-2006 వరకు పుట్టిన వారై ఉండాలని, తేదీ 28-06-2024 లోపు పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు అర్హులని తెలిపారు.18 సంవత్సరాలు నిండి, 59 సంవత్సరాల మధ్యలో ఉన్న రైతులు అర్హులని తెలిపారు. కొత్తగా పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు, ఇదివరకు రైతు బీమా నమోదు చేయని రైతులు వారి యొక్క పట్టాదార్ పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, నామిని పేరు, వారి నామిని ఆధార్‌కార్డు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి (ఏఈఓ) గ్రామంలోని రైతు వేదికలో అందజేసి రైతుబీమా నమోదు చేయించుకోవాలని కోరారు.

గీత కార్మికులందరికీ సేఫ్టీమోకులు ఇవ్వాలి

- గీతకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు

నవతెలంగాణ-రామన్నపేట

యాదాద్రి భువనగిరి జిల్లాలో కల్లుగీత వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికుడికి ఉచితంగా సేఫ్టీమోకులను తక్షణమే అందజేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని జయరాములు ప్రభుత్వాన్ని కోరారు. మండలకేంద్రంలోని పట్టణంలోని అమృతవనంలో ఆదివారం ఆ సంఘం మండల అధ్యక్షులు ఎర్ర రవీందర్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అన్నారు.ప్రమాదం అని తెలిసిన తమ జీవనోపాధి కోసం గత్యంతరం లేని పరిస్థితులలో కల్లుగీత వృత్తిని కల్లుగీత కార్మికులు కొనసాగిస్తున్నారని తెలిపారు.ఈ సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 520 మంది గీత కార్మికులు వృత్తిలో ప్రమాదానికి గురైతే యాదాద్రి భువనగిరి జిల్లాలోనే సుమారు 80 మంది గీత కార్మికులు ప్రమాదానికి గురై కొందరు శాశ్వతంగా వికలాంగులుగా మారితే మరికొందరు మృతి చెందారన్నారు.ప్రభుత్వం గీతవృత్తిలోని ప్రమాదాలు నివారించడానికీ ఆధునిక పద్ధతుల్లో తయారుచేసిన సేఫ్టీ మోకులను ఇవ్వాలను కోరారు.సేఫ్టీమోకుల డెమో రూపొందించడంలో యాదాద్రి భువనగిరి జిల్లా గీత కార్మికులు కీలక భూమిక పోషించారని తెలిపారు.సేఫ్టీ మోకులను తక్షణమే యాదాద్రి భువనగిరి జిల్లాలోని గీత కార్మికులందరికీ ప్రభుత్వం అందించాలని కోరారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణయ్య మాట్లాడుతూ నందనంలో శంకుస్థాపన చేసిన నీరాఉత్పత్తి కేంద్రాన్ని తక్షణమే నిధులు కేటాయించి, పనులను పూర్తి చేసి ప్రారంభించాలని కోరారు. వారికి నెలకు రూ.4వేల వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని, వృత్తిలో గాయపడ్డ శాశ్వత అంగ వికలాంగులకు, మృతి చెందిన కార్మికులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి



సొసైటీకి 5 ఎకరాల భూమిని ఇవ్వాలని, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు, జిల్లా సహాయ కార్యదర్శి, మండల కార్యదర్శి పులిభిక్షం, మండల అధ్యక్షులు ఎర్ర రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు కూనూరు మల్లేశం, మండల కోశాధికారి మునుకుంట్ల లెనిన్, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి బైరు రామకృష్ణ, పబ్బు గంగాధర్, పబ్బు వెంకన్న, కప్పల నవీన్, నోములసత్యనారాయణ, పబ్బుశేఖర్, పబ్బతి జహంగీర్, పల్సాం కనకయ్య, సూర్వి ఎల్లయ్య, పబ్బా సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

ఆందోల్‌మైసమ్మ బోనాల ఉత్సవాలలో ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో ఆందోల్ మైసమ్మ బోనాలు, చండీహోమం ఆదివారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం గ్రామంలో అమ్మవారి రథోత్సవం కళాకారులచే ఘనంగా నిర్వహి స్తామని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్.మోహన్ బాబు తెలిపారు.అనంతరం కామిశెట్టి విజయకుమార్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు తాడూరి వెంకట్‌రెడ్డి,చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి,పీఏసీఎస్ ఉపాధ్యక్షులు చెనగోని అంజయ్యగౌడ్,కాంగ్రెస్ జిల్లా సీనియర్



నాయకులు పబ్బురాజుగౌడ్, బ్లాక్ మండల పట్టణ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, మాజీ ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచులు ఏలువర్తి యాదగిరి, ఓంప్రకాష్, ఉత్సవ కమిటీ సభ్యులు చిలుకూరి మల్లారెడ్డి,బుర్ర స్వామిగౌడ్,ముదిగొండ రమేష్,గుండు శ్రీహరిగౌడ్, చిట్టెంపల్లి జంగయ్య, ఈద్దుల విజయ్,గంగాధర్, అత్తాపురం అంజిరెడ్డి, రవీందర్,ప్రవీణ్‌రెడ్డి,శ్రీకాంత్ పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ గొప్ప నిర్ణయం

నవతెలంగాణ-బొమ్మలరామారం

కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు మాదిరెడ్డి ముకుందారెడ్డి అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.రుణమాఫీతో కొన్ని లక్షల రైతుకుటుంబాలకు మేలు జరుగుతుందని, కాంగ్రెస్ అంటే రైతు పక్షపాతి అని అన్నారు. కాంగ్రెస్ పేదల పక్షమన్నారు.రైతు రుణమాఫీ చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బాహార్‌పేట్‌లో బోనాల పండుగ

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

పట్టణకేంద్రంలోని ఆదివారం బాహర్‌పేటలో పోచమ్మతల్లికి బోనాలు కాలనీ ప్రజలు సమర్పిం చుకున్నారు. శంకరయ్య హోటల్ గడ్డమీద గల బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా డప్పు, వాయిద్యాలు గొల్ల కురుమడోలు చప్పుడులతో బోనాలు తీసుకెళ్లారు.ఈ కార్యక్ర మంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ



మున్సిపల్ ఛైర్మెన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్లు ఈరపాక నర్సింహ, పడిగేల రేణుక ప్రదీప్, నాయకులు దర్గాయి హరిప్రసాద్, కాల్య నాగరాజు,విజయేందర్, బెండ శ్రీకాంత్ ఆంజనేయులు, పాల్గొన్నారు.

అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు తీగుళ్ల శ్రీనివాస్ కోరారు. చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు ఎస్ఎఫ్ఐ గ్రామ కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు తీగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగ బడ్జెట్ పై తీవ్ర అన్యాయం చేసిందన్నారు.గత ప్రభుత్వం విద్యార్థులను విద్యకు దూరం చేసే పరిస్థితి చేసిందన్నారు.ఇప్పుడైనా విద్యారంగానికి ఈనెల 23న జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు.పాఠశాలలో ఉన్న స్కావెంజర్



పోస్టులను అటెండర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చిన్నకోడూరు గ్రామ శాఖ అధ్యక్షులు కిషోర్,కార్యదర్శి శివకుమార్, మణికంఠ,అభి,నర్సింమ, నందు,జయంత్, సింధు,చందు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్‌ఖర్గే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి

అఖిల భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్‌ఖర్గే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రాష్ట్ర సేవా కార్యదర్శి పిట్టల బాలరాజ్ అధ్యక్షతన ఏరియా ఆస్పత్రిలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదాల అధ్యక్షులు సామల రవీందర్, భువనగిరి అసెంబ్లీ ఇన్‌చార్జి ఎండి వాజిద్, చామల యువసేన నాయకులు హీరేకర్ శ్రీనివాస్, భువనగిరి పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకురు ప్రకాష్, సోమ రవీందర్‌రెడ్డి, శెనిగల ఉపేందర్, నర్సింహ,జాని, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

నూతనకమిటీ ఎన్నిక

నవతెలంగాణ-రామన్నపేట

శ్రీ భావనఋషి యువజన సంఘం నూతన కమిటీ ఎన్నికను ఆదివారం మండలంలోని వెల్లంకి గ్రామంలో నిర్వహించారు.నూతన కమిటీ అధ్యక్షులుగా మిర్యాల రాజు, ఉపాధ్యక్షులుగా చెరిపెల్లి శ్రీకాంత్, గుర్రంమహేష్, ప్రధానకార్యదర్శిగా వనం శ్రీహరి,సహాయ కార్యదర్శిగా తాటి మహేష్, పున్న నరేష్, కోశాధికారిగా రుద్ర ఉమాపతి,సాంస్కృతిక కార్య దర్శిగా వనంలెనిన్, కార్యవర్గ సభ్యులు నల్లవెంకటేష్, మిర్యాల శ్రీకాంత్,సుంకి అరుణ్, పున్న బాలరాజు, వనం శివ, బర్రెంకల శివ కిశోర్, గుర్రం నరేష్, చిందం ఉమాశంకర్, ఎన్నికయ్యారు.



రమనేశ్వరంలో గురుపూర్ణిమ ఉత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో శివశక్తి షిర్డీసాయి అనుగ్రహ మహాపీఠంలో సిద్ధగురు శ్రీ రమణానందమహర్షి ఆధ్వర్యంలో గురుపౌర్ణిమ సందర్భంగా క్షేత్రంలోని బంగారు శివలింగానికి అభిషేకం చేశారు.భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.వివిధ పూజా కార్యక్రమాలు ధూప దీప నైవేద్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని పోచమ్మ తల్లి ఆలయం వద్ద టీపీసీసీ ప్రధానకార్యదర్శి పోత్నక్‌ప్రమోద్‌కుమార్ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ ఆదివారం నిర్వహించారు. పట్టణంలోని శంకరయ్య హోటల్ గడ్డమీద గల బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా బహరుపేటలోని పోచమ్మ తల్లి ఆలయం వద్దకు డప్పు వాయిద్యాలు, గొల్ల కురుమల డోలు చప్పుడులతో, శివసత్తుల శిగాలతో చేరుకున్నారు .పోచమ్మ తల్లి ఆలయం వద్ద ప్రధాన పూజారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మెన్ బర్రెజహంగీర్, కౌన్సిలర్స్ ఈరపాక నర్సింహ, పడిగల రేణుక ప్రదీప్, నాయకులు దర్గాయి హరిప్రసాద్, కాల్య నాగరాజు,దాత్రక్ విజేందర్, బెండశ్రీకాంత్,పోత్నక్ ఆంజనేయులు పాల్గొన్నారు.

అన్నదానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

గురుపౌర్ణమి సందర్భాన్ని పురస్కరించుకొని ఆలేరు పట్టణంలో ఆదివారం గరికపాటి సత్యనారాయణ గురుస్వామి ప్రథమవర్ధంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల, స్థానిక రైల్వేస్టేషన్, స్థానిక మంత్రపురి రోడ్డు దగ్గర సత్యం గురుస్వామి సన్నిధానం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు బెల్దే కాశీనాథ్, బందెల విష్ణుమూర్తి, చెన్న రాజేష్, సందీప్, సాగర్, మాలదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రగతిశీల ఆటో యూనియన్ సభకు తరలిన నాయకులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో ప్రారంభమైన, తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ఫెడరేషన్ (ఐఫ్‌టీయూ) రాష్ట్ర 5వ మహాసభకి ఆలేరు మండల కేంద్రం నుండి సంఘం నాయకులు తరలి వెళ్లారు. జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.సంఘం ప్రధాన కార్యదర్శి తోడేటి నాగేశ్వర్‌రావు, రాష్ట్ర అధ్యక్షులు కృష్ణను మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యదర్శి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అర్.జనార్ధన్, ఆ యూనియన్ ఆలేరు అధ్యక్షులు ఎగిడి ఉప్పలయ్య, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి వేడుకల్లో డాక్టర్ చినుకని శివప్రసాద్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలకేంద్రంలో వలిగొండ రోడ్డులో ఉన్నా సాయిబాబా గుడిలో ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా డాక్టర్ చినుకని శివప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ హోమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకని శివప్రసాద్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నిర్వహించిన అన్న దానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,యాదమ్మ,బోయసంజీవ, పీఎస్ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | జులై 22, 2024 | www.navatelangana.com

పాదయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కేతపల్లి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నేడు జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతు మూసి ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరిచి కుడి కాలువ వెంట మూసి గురుకుల పాఠశాల వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఇతర ప్రజా సమస్యల పరిష్కారం కోసం మూసి దగ్గర నుంచి బొప్పారం కాసనగోడు గుడివాడ కొర్లపాడు మీదుగా కేతేపల్లి ఎమ్మార్వో ఆఫీస్ వరకు జరిగే పాదయాత్రకు మండలంలోని అన్ని గ్రామాల మేధావులు రైతులు వ్యవసాయ కార్మికులు మద్దతు తెలిపి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు వంగూరి వెంకన్న సుంకర సత్తయ్య నీలం సైదులు గుండాల పుల్లమ్మ పెరిక మల్లయ్య బండమీది అంజయ్య చెరుకు రమేష్ గోలి ఎల్లయ్య పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

రైతు రుణమాఫీ సందర్భంగా ఆదివారం చిట్యాల మండలంలోని వెల్మినేడు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చిత్రపటాలకు రైతులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, కార్యదర్శి చిర్రగోని శ్రీశైలం, పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మాజీ సర్పంచ్ దేశ బోయిన మల్లమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి పారిజాత నరసింహ, కాటం సత్తయ్య దేశగోని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధం ఎక్కడ?

- జిల్లాలో పర్యావరణానికి ముప్పు
- అడుగడుగునా అధికారుల నిర్లక్ష్యం



నవతెలంగాణ-భువనగిరి

జిల్లాలో ప్లాస్టిక్ నిషేధం అమలు కావడం లేదు. ప్లాస్టిక్ విధిగా ఉపయోగించడంతో జిల్లాలో పర్యావరణానికి ముప్పు పెద్దఎత్తున ఏర్పడుతుంది. కాలువలు, గాలి భూసాంం ప్లాస్టిక్‌తో నిండిపోతున్నాయి. దీంతో మనుషులతో పాటు జీవజాలానికి,పక్షులకు, జీవన మనుగడకే ముప్పువాటిల్లుతుంది.ఇప్పటికే యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రవహిస్తున్న మూసీ కాలువతో రసాయనాలతో పరివాహక ప్రాంత ప్రజలు పక్షులు, జంతువులు తినే ఆహారం, భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమైపోయాయి.మరోవైపు ప్లాస్టిక్ వాడకం పెరగడంతో ఈ ప్రాంతమంతా ప్లాస్టిక్‌తో కలుషితమవుతున్నాయి.

ప్లాస్టిక్ నిషేధం అమలు ఎక్కడ?

పర్యావరణానికి హాని కలిగిస్తున్న ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ను నిర్మూలించేందుకు ప్రకటించిన నిషేధం అమలులో మాత్రం నిస్తేజంగా కనిపిస్తుంది. ప్లాస్టిక్ కవర్ల నిషే ధాన్ని అమలుచేయాల్సిన అధికార యంత్రాంగం నిమ్మకు నిరేత్తినట్లుగా వ్యవహరిస్తున్నదనే విమర్శలు ఉన్నాయి. నిషేధంలో కీలకభూమికను పోషించాల్సిన అధికారులు సిబ్బంది ఇప్పటికీ క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టే నామమాత్రపు దశలోనే ఉంది.

25 రకాల ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం

అలంకరణ కోసం వాడే థర్మోకోల్, క్యాండీ స్టిక్, ఐస్క్రీమ్ స్టిక్, ప్లాస్టిక్ జెండాలు, ప్లాస్టిక్ ఫోర్కు, చెంచాలు, ప్లాస్టిక్‌ప్లేట్లు, గ్లాస్లు, ఇయర్బడ్స్ సహా అనేక సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులపై కేంద్రప్రభుత్వం 2022 జూలైలో నిషేధం ప్రకటించింది. కేంద్ర పర్యా వరణశాఖ నోటిఫికేషన్ జారీ చేసి దాదాపు రెండేండ్లవుతున్నా అధికారులు మాత్రం పెద్దగా పట్టించుకోవడం లేదని, మీన మేషాలు లెక్కించడంతోనే కాలాన్ని గడిపేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

అవగాహన లేని యంత్రాంగం

ప్లాస్టిక్ నిషేధం అమలుపై ఇప్పటికి జిల్లాలో మున్సిపాలిటీలలో, గ్రామపంచాయతీలో ఉన్న సిబ్బందికి తగిన అవగాహన కల్పించ లేదు.కేంద్రం నిషేధించిన ప్లాస్టిక్ వస్తువుల వివరాలు పారిశుధ్య నిర్వాహణ చేస్తున్న జవాన్లకు తెలియని పరిస్థితి ఉందంటే ఆశ్చర్యం కలగక మానదు. నిషేధం అమలులోకి వచ్చి రెండేండ్లవుతున్నా అడపాదడపా తనిఖీలు నిర్వహిస్తున్న పూర్తిస్థాయిలో నిషేధం అమలు చేయడంలో విఫలమవుతున్నారు.

పరికరాలు ఎవి?

గతంలో 50 మైక్రాన్ల లోపు మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను నిషేధించినప్పుడు వాటి మందం కొలిచేందుకు మైక్రోమీటర్ల పరికరం జిల్లాలో ఎక్కడ కొనుగోలు చేయలేదు . మొదట్లో హడావిడి చేసి, క్రమంగా నిషేధం అమలు మాట మరిచిపోయారు.

షాపుల్లో ప్లాస్టిక్ అమ్మకాలు

షాపులో ప్లాస్టిక్ పెద్దఎత్తున అమ్మకాలు నిర్వహిస్తున్నారు.మొదట హడావుడి చేసిన తరువాత నిషేధం అమలుపై పెద్దగా దృష్టి సారించలేదు.ఇప్పుడు కనీస కన్నేతి చూడడం లేదు.

ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలుచేయాలి
సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు-బట్టుపల్లి అనురాధ



పర్యావరణం, మనవ, జీవజాతుల మనుగడకు నేడు అత్యంత ప్రమాదక రమైన ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధం చేయడానికి ప్రజలలో ఎప్పటికప్పుడు మరింత అవగాహన కల్పి స్తూ, ఉత్పత్తిదారులపై, అమ్మ కపుదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. జిల్లాలోని మున్సిపల్ కేంద్రాలలో హోల్‌సేల్, రిటైల్ షాపులలో బహిరంగంగా అమ్మకాలు చేస్తున్న పట్టించుకోకుండా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. వ్యాపారులకు ప్లాస్టిక్‌స్థానంలో ప్రత్యామ్నాయాలను అందుబాటులోకి తీసుకురావాలి.షాపులకు ముందుగా నోటీసులివ్వడంతో ట్రేడ్ లైసెన్స్‌లు రద్దు చేయాలి.



మంత్రి కోమటిరెడ్డి సహాయం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్‌కు చెందిన పెయింటర్ జెర్రిపోతుల మల్లేష్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందాడు.ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం ద్వారా తెలుసుకున్న రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమా ఆటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా వారి కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థికసాయం కౌన్సిలర్ పడిగల రేణుక ప్రదీప్ ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్‌ప్రమోద్‌కుమార్, 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్,కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్,బుషపాక భిక్షపతి, తోట మహేందర్,మాటూరు ఆంజనేయులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-చౌటుప్పల్

రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం గ్రామంలోని 8వ వార్డులో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడారు.మాట ఇస్తే తప్పని ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. రైతులు, పేదలు, అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, నాయకులు పాశం సంజయ్‌బాబు, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, పాశం శ్రీనివాస్, లందగిరి భీమయ్య, యాదయ్య, ఊదరి వెంకటేశ్, ఆకుల యాదిరెడ్డి, నర్సింహా, దేశెట్ల భిక్షం, ఎర్ర శంకర్, వీరయ్య, బద్రి బాలరాజు, స్వామి, శ్రీధర్, ఎస్‌కె.ఖాశీం పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా సంగు జానయ్య

నవతెలంగాణ-చండూరు

లయన్స్ క్లబ్ చండూరు సేవ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన లయన్ సంగు జానయ్య, ఇమీడియెట్ పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ లయన్ తీగల మోహన్ రావు, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కె వి ప్రసాద్‌ల సమక్షంలో ఆదివారం భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అధ్యక్షులు సంగు జానయ్యను లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. అలాగే నూతన కార్యదర్శి, కోశాధికారిగా లయన్ లతీఫ్ పాషా, లయన్ వెంకట్ రెడ్డి ఏనుగు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో లయన్ శ్రీశైలం పున్న, లయన్ యాదగిరి గంజి, యం జె ఎఫ్ లయన్ సతీష్ కొత్తపాటి, లయన్ నెల్లూరి శ్రీనివాసులు, లయన్ కోడి శ్రీనివాస్, లయన్ దోటి వెంకన్న, శ్రీనివాసులు చిలుకూరి, లవకుమార్, రఘు మా రెడ్డి, నాగరాజు, మహేందర్, లయన్ కోడి అరుణ, లేడీస్ కో ఆర్డినేటర్ లయన్ స్వాతి సంగు, నాగలక్ష్మి, శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.



పురస్కారాల స్వీకారం

నవతెలంగాణ-చండూరు

వ్యాస పౌర్ణమి సందర్భంగా ఆదివారం కర్నూల్‌లో నిర్వహించిన హిందూ ఉపాధ్యాయ సమితి వ్యాస మహర్షి జాతీయ పురస్కారాలను చండూరు మున్సిపాలిటీకి చెందిన ముగ్గురు తెలుగు ఉపాధ్యాయులు, చండూరు సాహితీ మేఖల సభ్యులు సుధీర్ బాబు, డాక్టర్ సచ్చిదానందం, నిర్మలానందం స్వీకరించారు. నల్లగొండ జిల్లాకు చెందిన చొల్లేటి వినోబాచారి, కాసోజు భూషణ్ ఆచార్యులు ఈ కార్యక్రమంలో పురస్కారాలు పొందారు. తెలుగు ఉభయ రాష్ట్రాలకు చెందిన పలువురు ఆధ్యాత్మికవేత్తలు హిందూ ఉపాధ్యాయ సమితి జాతీయ అధ్యక్షులు దేగల మహేష్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇడుకోజు రాఘవేంద్ర చారి, కర్నూలు మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, పాణ్యం శాసన సభ్యురాలు గౌరు సుచరిత, కర్నూలు శాసనసభ్యుడు టిజి భరత్ కార్యక్రమానికి హాజరయ్యారు.వీరు ముగ్గురు తెలుగు భాషా ఉపాధ్యాయులుగా, జాతీయవాద, ఆధ్యాత్మిక సేవలకుగాను ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా సాహితీ మేఖల అధ్యక్ష కార్యదర్శులు అంబటిపూడి సుబ్రహ్మణ్యంశాస్త్రి, పున్న అంజయ్య, మంచుకొండ చిన్న బిక్షమయ్య చండూరు హైస్కూల్ ప్రధా నోపాధ్యాయులు ఎడ్ల బిక్షం పలువురు ఉపాధ్యాయులు, ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో కూలీలకు గాయాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని దొరకుంట గ్రామ శివారులో జాతీయ రహదారి 65 పై నాటుకు వెళుతున్న కూలీలను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో కూలీలకు గాయాలు అయిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దొరకుంట గ్రామానికి చెందిన పలువురు మహిళలు వరి నాటుకి జాతీయ రహదారి 65పై నడుచుకుంటూ వెళుతున్న క్రమంలో విజయవాడ నుండి హైదరాబాదు వెళుతున్న గుర్తు తెలియని వాహనం వారిని వెనక నుండి ఢీకొట్టడంతో గ్రామానికి చెందిన సుంకరి రాజ్యలక్ష్మి, దొంగరి రమాదేవి, ఎర్రంశెట్టి కావ్య లకు ప్రమాదంలో గాయాలు అయినాయి. వారిని ప్రథమ చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో సుంకరి రాజ్యలక్ష్మి కి తీవ్ర గాయాలు కావడంతో పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుల కుటుంబ సభ్యులు రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు దీంతో పోలీసులు వాహనం ఆచూకీ కోసం ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు.

మొద్దునిద్రలో ఆర్అండ్ బీ అధికారులు



- ప్రజల కష్టాలు పట్టని ఉద్యోగులు
- ముందు వినయం ఆ తర్వాత వారిదారి వారిదే
- ధ్వంసమైన రోడ్లతో నరకం అనుభవిస్తున్న వాహనదారులు, ప్రజలు

నవతెలంగాణ-రామన్నపేట

రోడ్లన్ని గుంతలమయంగా మారి శిథిలావస్థకు చేరి ప్రయాణికులు, వాహనదారులు, ప్రజలు భయాందోళన లతో నరకం అనుభవిస్తూ రోడ్లు బాగు చేయండి... మమ్ములను రక్షించండి మహాప్రభో అంటూ రామన్నపేట పట్టణ, మండల ప్రజలు విన్నవించారు.అయినా స్థానిక ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోకుండా మొద్దునిద్ర పోతున్నారని సర్వత్ర ఆరోపణలు వ్యక్తమవుతు న్నాయి.రామన్నపేట మండలకేంద్రంలోని సుభాష్ విగ్రహం నుండి దుబ్బాక రోడ్డులోని ఎల్లమ్మ గడ్డ వరకు రోడ్డు గుంతలమయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారింది. పూర్తిగా ఇరుకుగా, అనేక మూలమలుపులతో ఉండే ఈ రోడ్డు ఒక వాహనం వస్తే మరో వాహనం పోలెదనేది నగ్నసత్యం. సోమవారం సంత రోజు ట్రాఫిక్ సమస్యతో పరిస్థితి మరింత దారుణంగాఉంటుంది. నిర్మాణమవుతున్న చిట్యాల - భువనగిరి రోడ్డులో రోడ్డు కొంతమేర వెడల్పు చేసి డివైడర్ నిర్మించారు.నిర్మాణం చేపట్టకముందు ఒక రకమైన కష్టాలు ఉంటే..ఈ డివైడర్ నిర్మించిన తర్వాత ప్రజలు మరోరకమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కెనరా బ్యాంకు దగ్గర వర్షపు నీరు మోకాళ్ళ లోతు నిలువ ఉంటూ అందరినీ ఇబ్బందుల గురిచేస్తుంది. సుభాష్ విగ్రహం దగ్గర రోడ్డు గుంతలు ఏర్పడి ప్రమాదగంటికలను మోగిస్తోంటే, అంబేద్కర్ విగ్రహం వద్ద ఒక పెద్ద గుంత ఏర్పడి అందరిని భయాందోళనకు గురి చేస్తుంది.దుబ్బాక, లక్ష్మాపురం రోడ్లకు ప్రమాదకరమైన గుంతలే కాకుండా ఇరువైపులా కంపచెట్లు రోడ్డును అక్రమించి అందరిని ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.అయినా అధికారులు నిర్లక్ష్యం వీడడం లేదని, ప్రజల కష్టాలను ఇబ్బందులను పట్టించుకోవడం లేదనే విమర్శలు అందరినుండి వ్యక్తమవుతున్నాయి.

ప్రజల కష్టాలు పట్టని ఆర్ అండ్‌బీ అధికారులు

రోడ్లు ధ్వంసమయ్యాయని, ప్రజలు నరకాన్ని అనుభవిస్తున్నారని, ఇప్పటికే అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని ప్రజలు అనేకమార్లు ఆర్ అండ్‌బీ అధికారులకు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోవడం లేదు.సీపీఐ(ఎం) నాయకులు ప్రమాదకరంగా ఉన్న గుంతల వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేసినా, వినతిపత్రాలు అందజేసినా ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకున్నట్లుగా వ్యవహరించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.

వారి ముందు వినయవిధేయత

స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఎదుట, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ ప్రతిపక్ష పార్టీల నాయకులు రోడ్ల మరమతుపై చర్యలు తీసుకోవాలని, ప్రజల కష్టాలు తీర్చాలని విన్నవిస్తున్న సమయంలో ఆర్‌అండ్‌బీ అధికారులు వినయ విధేయతలతో వింటూ 24 గంటల్లో, రేపటి నుండే పనులు ప్రారంభిస్తామని వినయం ప్రదర్శిస్తూ... ఆ తరువాత నిర్లక్ష్యంతో ఏమి పట్టనట్టుగా యథావిధిగా వ్యవహరిస్తుండడం పరిపాటిగా మారిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్లన్నంటికీ తాత్కాలిక మరమ్మతులు చేసి, కంప చెట్లను కూడా తొలగించే పనులు కూడా చేయలేదని వాహనదారులు, ప్రజలు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. తాత్కాలిక మరమ్మతులు కూడా శ్రద్ధతో బాధ్యతాయుతంగా చేయాలని, పట్టీపట్టనట్టుగాచేయకూడదని ప్రజలు కోరుతున్నారు.

శాసనమండలి చైర్మెన్ ప్రత్యేకపూజలు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

గురుపూర్ణిమ సందర్భంగా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని సాయిబాబా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలలో తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుఖ సంతోషాలతో ఉండాలని గురుపూర్ణిమ సందర్భంగా సాయిబాబాను ప్రార్థించినట్లు తెలిపారు. వానలు సంవృద్ధిగా పడి, పంటలు పుష్కలంగా పండలని ఆయన కోరారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెంది ఆనందంగా జీవించాలని ఆయన చెప్పారు. ఎలాంటి విపత్తులు రాకుండా ఏళ్ల వేళలా ప్రజలకు రక్షణగా సాయిబాబా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తేరేటిపల్లి హనుమంతు, బూరుగు కృష్ణయ్య, కుర్రె రవికుమార్, డి లక్ష్మీనరసింహారెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డు తీసుకోవాలి



- తాపీపనివారల సంఘం సూర్యాపేట అధ్యక్షులు వల్దాస్ శ్రీను

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికుడు ప్రభుత్వం అందజేసే లేబర్ కార్డు తీసుకోవాలని డివిజన్ తాపీ పనివారుల సంఘం సూర్యాపేట అధ్యక్షుడు వల్దాస్ శీను అన్నారు. ఆదివారం స్థానిక ఆ సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డుతో పాటు సంఘం ఐడి కార్డులు తీసుకున్నట్లయితే ఏ ప్రమాదం జరిగిన ప్రభుత్వంతో పాటు సంఘం కూడా ఆదుకునే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి అండగా మనమంతా ఐక్యంగా ఉండాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఏ సమస్య వచ్చిన అందరం కలిసి చర్చించుకొని పరిష్కరించు కుందామని తెలిపారు. పనిచేసే ప్రదేశాల్లో ప్రమాదాలు జరిగినట్లయితే సంఘం తరపున ఆర్థికంగా సహాయం చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇదంతా సాధ్యపడాలంటే ప్రతి ఒక్కరు సంఘ ఐడి కార్డు తప్పక తీసుకోవాలని కోరారు. ఇది మీకు మీ కుటుంబానికి భరోసాగా ఉంటుందని చెప్పారు. అలాగే సంఘం అభివృద్ధికి కృషి చేసిన వారు అవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు గుత్తి నగేష్, ప్రధాన కార్యదర్శి కోట శ్రవణ్, ఉపాధ్యక్షుడు ఇరుగు దిండ్ల అంజయ్య ,సహాయ కార్యదర్శి కుంచం రవి, కోశాధికారి పోల గాని బిక్షం గౌడ్, ఆర్గనైజర్ వంగూరి డానియల్, నామ సైదులు, గోనె నాగయ్య, మల్లెల నర్సిరెడ్డి, మామిడి గౌరయ్య, జానీ పాషా, పడిదల శ్రీను, వుబ్బపెల్లి నరసింహ, శ్రీనివాస్‌రెడ్డి, కొండయ్య, వెంకటరెడ్డి, రవికుమార్, శ్రీను పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ



నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

పెండింగ్‌లో ఉన్న ఫీ జురీయింబర్స్‌మెంట్,స్కాలర్ షిప్ ల విడుదల కోసం ఈనెల 23న జరిగే జిల్లా కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ డిమాండ్ చేశారు.ఆదివారం భువనగిరి జిల్లాకేంద్రంలోని సుందరయ్యభవన్‌లో ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ సమావేశం పట్టణ అధ్యక్షులు ఈర్ల రాహుల్ అధ్యక్షతన నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు విడుదల కావడం లేదన్నారు.ఐదేండ్ల నుండి స్కాలర్‌షిప్‌లు విడుదల కాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని విమర్శించారు .ప్రజాపాలన అని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.8 వేల కోట్లకు పైగా స్కాలర్‌షిప్‌లు,ఫీజురీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు.ఏ ప్రభుత్వాలు వచ్చినా విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నాయని తెలిపారు.స్కాలర్‌షిప్‌లు విడుదల కాకపోవడంతో పేద విద్యార్థులు చదువుకు దూరమైన పరిస్థితి నెలకొన్నదన్నారు.ముఖ్యమంత్రి పత్రిక ప్రకటనలు ఇస్తే సరిపోదని వాటిని అమలుపరిచేటట్లు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి ఎండి. నేహాల్,ఉపాధ్యక్షులు ఈర్ల కార్తీక్,పట్టణ కమిటీ సభ్యులు భవాని శంకర్, సతీష్, శ్రీధర్,సన్ని పాల్గొన్నారు.

వెల్లంకి పద్మశాలి యువజన సంఘం కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామ పద్మశాలి యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.జీవన్ సంఘం నూతన అధ్యక్షులుగా రావేటి రమేష్, ఉపాధ్యక్షులుగా మిర్యాల గణేష్,ప్రధానకార్యదర్శిగా మిర్యాల రాజ్ కుమార్, సహాయకార్యదర్శులుగా తాటి ఉపేందర్, దూలం జయప్రకాష్, కోశాధికారిగా అంబటి బాలరాజ్, కార్యవర్గ సభ్యులు చెలిపెల్లిపురుషోత్తం, అయిటిపాముల శివగణేష్, గంజి ఈశ్వర్, శ్యామల, పవన్, కల్యాణ్ ఎన్నికయ్యారు.

సాగర్ నీటితో చెరువులు నింపాలి



నవతెలంగాణ-మునగాల

సాగర్ నీటితో చెరువులు కుంటలు నింపాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు కోరారు. ఆదివారం సాగర్ ఎడమ కాల్వను సందర్శించి మాట్లాడారు. ఎడమ కాల్వకు 5500 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినప్పటికి మండల ప్రజలకు మాత్రం తాగునీరు అందిం చేందుకు పోవటం శోచనీయమ న్నారు.పాలేరు జలాశయానికి నీటిని తరలిస్తూ హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గ ప్రజల అవరాలు తీర్చకపోవటం విడ్డూరంగా వుందన్నారు. కాల్వలు ఎత్తిపోతల పథకాల ద్వారా చెరువులు కుంటలు నింపి ప్రజలు తాగునీటి అవసరాలు తీర్చాలన్నారు. జగన్నాథపురం, నర్సింహులగూడెం, మాదారం, వెంకటరాంపురం,కల కోవ,రేపాల, సీతానగరం, మునగాల, గణపవరం, తిమ్మారెడ్డిగూడెం, కొక్కిరేణి, బరాఖత్‌గూడెం, కృష్ణా నగర్, నారాయణ గూడెం, గ్రామాల్లో నీటి ఎద్దడి వుందన్నారు. ఇంతో వరకు చెరువుల్లో కుంటల్లోకి చుక్క నీరు కూడా రాలేదని చెప్పారు. మునగాల గ్రామ సమీపం నుంచి సాగర్ కాల్వ నీరు వెళ్ళు తున్నా మండల ప్రజలకు తాగునీరు దిక్కుకు పోవటం అన్యాయ మని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్ప టికైనా అధికార యంత్రాంగం స్పందించి తాగునీటి సమస్యను ప్రభు త్వం దృష్టికి తీసుకుపోవాలని కోరారు.

రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి రేవతి

నవతెలంగాణ-చండూరు

కొత్తగా పాసు పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని చండూరు మండలం ఏవో రేవతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 28లోపు ధరణిలో రిజిస్ట్రేషన్ అయిన పట్టాదారులు వారి యొక్క పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లతోపాటు రైతు బీమా దరఖాస్తు ఫారం నింపి వారి క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించాలని ఆమె తెలిపారు. ఈ ప్రక్రియ ఆగస్టు 5వ తారీకు వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారి యొక్క నామిని మరణించినట్లయితే వారు తిరిగి నామినీ పేరును మార్చుకోగలరని, ఇతర తప్పులు ఏమైనా ఉంటే జూలై 30వ తేదీ లోపు సరి చేసుకోవాలని తెలిపారు.

బావిలోకి దిగి రైతు మృతి



నవతెలంగాణ-మునగాల

వ్యవసాయ బోరు బావిలోకి దిగి ఊపిరాడక రైతు మృతి చెందిన ఘటన ఆదివారం మండల పరిధిలోని కలకోవ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొమరాజు లక్ష్మయ్య గ్రామంలో పొలం కౌలుకు చేస్తున్నారు. బోరుగుంటలో మోటారును అమర్చేందుకు దిగాడు. సుమారు 20 ఫీట్ల లోతుకు దిగటంతో ఊపిరి ఆడక చనిపోయి ఉంటాడని భావిస్తున్నారు. మృత దేహాన్ని బయటకు తీసేందుకు తాహశీల్దార్ వలిగొండ ఆంజనేయులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. స్థానికులు పోలీసు ఫైర్ సిబ్బందితో సుమారు 4 గంటల పాటు శ్రమించి చివరకు జెసిబి సహాయంతో శవాన్ని బయటకు తీశారు. శవాన్ని పోస్టుమార్టం చేసేందుకు మృతదేహాన్ని కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

గంజాయి విక్రయదారుల రిమాండ్

నవతెలంగాణ-నేరేడుచర్ల

గుట్టుగా గంజాయి క్రయ విక్రయాలు నిర్వహిస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్టు హుజూర్నగర్ సిఐ చరమంద రాజు నేరేడుచర్ల ఎస్సై రవీందర్ తెలిపారు. నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేరేడుచర్ల పట్టణం జాన్ పహాడ్ రోడ్డు లో కాళీ వెంచర్ దగ్గర శనివారం సాయంత్రం గంజాయి బ్యాచ్ ఉన్నట్లు సమాచారం తో వారిని పట్టుబడి చేసినట్టు తెలిపారు. వీరిలో యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులో లేబర్‌గా పనిచేసే బీహార్‌కు చెందిన రామచంద్ర మహారా, యూపీకి చెందిన సునీల్ ప్రసాద్, మేళ్లచెరువు మండలం హేమ్ల తండకు చెందిన ధరావత్ ముఖేష్ పాలకవీడు మండలం మీగడం పాడు తండాకు చెందిన మాలోత్ సంతోష్, మఠంపల్లి మండలం మంచ్యా తండకు చెందిన రూపావత్ సాయికుమార్ ఉన్నట్టు తెలిపారు. వారిని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్టు,, వారి వద్ద నుండి 100 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు అయన తెలిపారు.

ప్రమాదకరంగా.. మూలమలుపులు

- పట్టించుకోని అధికారులు
- చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలకేంద్రం నుంచి ఆయా గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్డుపై పలుచోట్లు ఉన్న మలుపులు ప్రమాదాలకు నిలయంగా మారాయి.ఈ మలుపుల వద్ద వాహనదారులు ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిన ఎన్నో సంఘటనలు ఉన్నాయి.అయినా అధికారులు మూలమలుపుల వద్ద కనీస రక్షణచర్యలు చేపట్టడం లేదు.ఈ నిర్లక్ష్యంతో అమాయకుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి.

మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే దారులు మూలమలుపులతో ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి.బొమ్మలరామారం మండల కేంద్రం నుండి నాగినేనిపల్లి వరకు,మర్యాల నుండి చీకటిమామిడి వరకు,ఖాజీపేట నుండి రంగాపురం వరకు ఈ మార్గం నిత్యం వేలాదివాహనాలు రాకపోకలు సాగుతూ ఉంటాయి.మూలమలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతూ ఉన్న మూలమలుపు కనీసం ప్రమాదం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం లేదని పలువురు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.మూలమలుపుల వద్ద కంపచెట్ల విపరీతంగా ఉండడంతో పలు గ్రామాల్లో రహదారులు మూసుకుపోతున్నాయి.ఈ క్రమంలో ప్రయాణికులు ఎన్నో మూలమలుపులను దాటుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీనితోడు ఆ దారిగుండా పెద్ద వాహనాలు ఏవైనా ఎదురైతే రోడ్డు దిగే పరిస్థితి లేకపోవడంతో రాకపోకలు ఇబ్బందులు తప్పడం లేదు.మలుపుల వద్ద నెమ్మదిగా వెళ్తే పర్వాలేదు కానీ.. కాస్త వేగంగా దూసుకొచ్చే వాహనాలను తప్పించుకోవడం కష్ట సాధ్యమే అని వాహనదారులు అంటున్నారు. మూలమలుపుల వద్ద వాహనాలు అకస్మాత్తుగా కనబడడంతో ద్విచక్రవాహనాలపై నుంచి కింద పడిన దాఖలలు కూడా లేకపోలేదు.మూల మలుపులు ప్రదేశాలలో ఆ శాఖ అధికారులు సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో ఆ దారిగుండా ప్రయాణించేవారు అతివేగంగా ఇష్టారీతిన ప్రయాణిస్తున్నారు.ఆ ప్రదేశాలు పిచ్చి మొక్కలతో నిండిపోయి ఉండడంతో ముందు నుంచి వచ్చే వాహనాలు కనబడకపోవడం, ఎదురుగా వాహనాలు ఢీకొట్టడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి.వర్షాకాలం కావడంతో రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో ఆ దారిగుండా వెళ్లడం వర్ణణాతీతమని ప్రయాణికులు వాపుతున్నారు.ఇలాంటి సమస్యలు తలెత్తుకుంటే ఉండాలంటే మూలమలుపులు సూచికలతో పాటు పిచ్చిమొక్కలను తొలగించేలా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

చర్యలు తీసుకోవాలి: బీజేపీ ఆలేరు సోషల్ మీడియా కన్వీనర్-పాములపర్తి నరేశాచారి

ఆయా గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్డపై ఉన్న మలుపులు వద్ద ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రమాదాలు జరగకుండా వేగనిరోధకలు, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి.



రైతులను రుణవిముక్తి చేయడమే లక్ష్యం

- అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే బాలు నాయక్

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

రైతులను రుణ విముక్తులను చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధ్వర్యంలో రెండు లక్షల రుణమాఫీలో భాగంగా మొదటి విడతలో లక్షలోపు రుణమాఫీ చేసిన సందర్భంగా అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద రైతు వేదికలో నిర్వహించిన రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉంటూ సంక్షేమ పథకాల గురించి వారికి తెలియజేయాలన్నారు. రైతు వేదికలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు పెంచాలన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు వర్షాన్ని లెక్కచేయకుండా ట్రాక్టర్లు, బైకులపై ర్యాలీగా వచ్చి సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే పంచలో వచ్చి రైతును తలపిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తేరా మణిపాల్ రెడ్డి, జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటి సతీష్ రెడ్డి, మాజీ ఎంపీపీ తేరా సత్యనారాయణరెడ్డి, దేవరకొండ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, మాజీ సర్పంచులు శీలం శేఖర్ రెడ్డి, రామావత్ శంకర్ నాయక్, కల్లూరి శ్రీనివాస్ రెడ్డి,పల్లె సత్యనారాయణ,మునావత్ లచ్చిరాం నాయక్, సీనియర్ నాయకులు పోశంరెడ్డి హనుమారెడ్డి, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, యువ నాయకులు డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి, నేనావత్ లక్ష్మణ్ నాయక్, ఆర్ దస్రు నాయక్, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-చింతపల్లి

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘడియగౌరారం, తీదేడు,ప్రాథమికోన్నత పాఠశాల హేమంతాలపల్లిలో ఆదివారం టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం సభ్యత్వ నమోదు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి కె.యాదగిరి మాట్లాడారు.పాఠశాలలలో స్థానిక సంస్థలకు పారిశుధ్య పనులు అప్పగించడం ద్వారా వారు సరైన సమయంలో పాఠశాలలను శుభ్రపరచకపోవడంతో పాఠశాలల్లో పారిశుధ్య లోపం కనిపిస్తుందన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య కార్మికులను నియమించాలని, రెండేండ్లుగా ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సరెండర్ లీవ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్, జీపీఎఫ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, వివిధ పాఠశాలలలో మిగిలిపోయిన లెఫ్ట్ ఓవర్ వేకెన్సిస్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నీరుడుఅంజయ్య, సురేందర్,జిల్లా కార్యదర్శి కాశిరెడికృష్ణారెడ్డి,యూటీఎఫ్ సీనియర్‌నాయకులు ఈ.హనుమంతు, ఆనంద్‌బాబు, వై.శ్రీరాములు, దేవకుమార్, బి.వెంకటేశం, బి.కృష్ణయ్య, కె.శ్రీలత, కె.వాణికుమారి, సువర్ణ, పద్మ భాగ్యలక్ష్మి, సుమలత,నాగరాజు, సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పాడి రైతులకు అందుబాటులో పశుసంచార వైద్య సేవలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పశు సంచార వైద్య సేవలు ఆలేరు నియోజకవర్గంగా పాడి రైతులకు మొబైల్ సంచార వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో, పశువులకు పాడి పశువులకు వైద్య సేవలు సకాలంలో అందించేందుకు 1962 ద్వారా సేవల అందుబాటులోకి వచ్చాయి. యాదాద్రి భువనగిరి జిల్లావ్యాప్తంగా ఆలేరు భువనగిరి నియోజకవర్గాలలో సంచార పశువైద్యశాల క్లినిక్ చేసే వాహనాలు రెండు, జిల్లావ్యాప్తంగా పనిచేస్తుండడంతో కాల్‌సెంటర్ ద్వారా పశువులకు,ఇతర సాదుజంతువులకు అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు 1962 కు కాల్ చేయడం ద్వారా ఈ సేవలు జంతుప్రేమికులకు అందుబాటులోకి వచ్చాయి.పశువుల ఇతర జంతువుల గర్భ సంబంధిత సమస్యలు చూడడంతో పాటు, పశువులు ఈనే క్రమంలో సమస్యలు తలెత్తినప్పుడు మెరుగైన వైద్య చికిత్స కొరకు వెటర్నరీ వైద్యులను పాడి రైతులు సాధు జంతువులకు సాధుకునే కుక్కలు, పిల్లి ,మేకలకి పంచారా మొబైల్ ద్వారా గొర్రెలకు చికిత్స అందిస్తారు.ఆలేరు నియోజకవర్గం వ్యాప్తంగా ఆలేరు, రాజపేట, తుర్కపల్లి, బొమ్మలరామారం, యాదగిరిగుట్ట, మోటకొండూరు, గుండాల, ఆత్మకూరుఎం, మండలాల వ్యాప్తంగా వైద్య సేవలు అందిస్తున్నారు.వాహనానికి అయ్యే ఖర్చు ఆన్లైన్ ద్వారా చెల్లిస్తారు.డాక్టర్ టీ .వినీత, పారవేట్ మనోజ్‌కుమార్, కెప్టెన్‌వంశీ, హెల్పర్ అప్రోచ్ సంచార పశు వైద్యశాల సేవలలో పనిచేస్తున్నారు.

పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలిగా మేకల రాజేశ్వరి

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) జిల్లా మహాసభల సందర్భంగా ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా మేకల రాజేశ్వరి, ఉపాధ్యక్షులుగా బయ్య జయలక్ష్మి, అల్లుబెల్లి వాణిశ్రీ, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల నరసమ్మ సహాయ కార్యదర్శులుగా పులుసు సుజాత, రామలింగమ్మ కోశాధికారిగా గంట కావ్యలతోపాటు సభ్యులుగా సైదమ్మ, పోలెబోయిన ఐలమ్మ, కంచనపల్లి మల్లేశ్వరి, జయసుధ, వి. సంతోష, దేశోజు ఆమని, ఖాత లింగమ్మ సంపూర్ణ, మంగమ్మ పి లక్ష్మి, శాంతమ్మ, గుణగంటి నీలమ్మ లను ఈ మహాసభలలో ఎన్నుకున్నారు. అనంతరం వీరితో పిఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి ఝాన్సీ ప్రమాణ స్వీకారం చేయించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహాసభలలో పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్ సీత పాల్గొని ప్రసంగించారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులు పరిష్కరించడంలో వైఫల్యం చెందారని ఆమె అన్నారు. భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలియజేశారు.

జిల్లాను తడిపేసిన ముసురు

- జిల్లా వ్యాప్తంగా 8.3 మి.మీ సగటు వర్షపాతం నమోదు
- అత్యధికంగా మునుగోడు.. అత్యల్పంగా నేరేడు కొమ్ములో నమోదు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో గత రెండు రోజులుగా కురుస్తున్న ముసురు వర్షాలతో వానాకాలం సాగుకు ఊరట కలుగుతోంది. వర్షాకాలం ఆరంభమై సుమారుగా రెండు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు ఒకటి, రెండు ఓ మోస్తరుగా కురిసిన వర్షాలు మినహా భారీగా కురవలేదు. దీంతో జిల్లాలో ఇప్పటివరకు సాగు శాతం తక్కువగానే ఉంది. ఈ పరిస్థితుల క్రమంలో గత రెండు రోజులుగా కురుస్తున్న ముసురులకు వరి నాట్లు పనుల్లో కదలిక వచ్చింది. జిల్లా వ్యాప్తంగా ఆదివారం 8.3 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. మరో కొన్ని రోజులు అల్పపీడనం కొనసాగటంతోపాటు, రుతుపవనాల ప్రభావం ఉండటంతో భారీ వర్షాలు కురుస్తాయేమోనని రైతులు గంపెడు ఆశలతో ఎదురు చూస్తున్నారు. కురిసిన మోస్తరు వర్షానికే జిల్లాలోని పలు కాలనీలలో రోడ్లపై వర్షపునీరు నిలిచింది. ప్రజలు అత్యవసర పనులకు గొడుగులు ధరించి బయటకు రావడం తప్పడం లేదు. జిల్లా వ్యాప్తంగా నేటికీ 168.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 233.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

మండలాల వారీగా వర్షపాతం..

మునుగోడు 16.3 మి.మీ నక్రేకల్ 14.0, తిప్పర్తి 13.9, కేతేపల్లి 13.8, శాలిగౌరారం 13.6, కనగల్ 13.2, మిర్యాలగూడ 10.6, కట్టంగూర్ 10.5, నల్గొండ 10.5, మాడుగులపల్లి 9.9, వేములపల్లి 9.9, నార్కెట్‌పల్లి 9.6, చిట్యాల్ 8.8, త్రిపురారం 8.5, చండూర్ 8.3, గుర్రంపోడ్ 8.2, గుండ్లపల్లి 8.0, నిడ్మనూరు 7.7, మర్రిగూడ 7.3, చింతపల్లి 6.8 దేవరకొండ 6.2, దామెరచెర్ల 5.8, తిరుమలగిరి సాగర్ 5.8, చందంపేట 5.1, నాంపల్లి 4.7, అనుముల 4.5, కొండ మల్లేపల్లి 4.0, గట్టుపాల్ 4.0, పి ఎ పల్లి 3.9, అడవిదేవులపల్లి 3.8, పెద్దవూర 3.8, నేరేడుగొమ్ము 3.0 నమోదైనాయి.

రాష్ట్రంలో ప్రైమరీ విద్యను బలోపేతం చేయాలి



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్రంలో ప్రైమరీ విద్యాను బలోపేతం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం ఆకారపు నరేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీప్రైమరీ తరగతులను నిర్వహించాలనే ప్రతిపాదన ప్రభుత్వ విద్యారంగానికి తీవ్ర నష్టం కలుగుతుందన్నారు.రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించి విద్యపై కేంద్రీకరణ చేసి విద్యారంగ సమస్యలపై విద్యార్థి సంఘాల నాయకులతో చర్చించాలన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ప్రాథమిక విద్యను అంగన్వాడీ సెంటర్లలో ప్లేస్కూళ్లను ఏర్పాటు చేసి కేజీ టు మూడో తరగతి వరకు విద్యను అందించాలనే నిర్ణయం ప్రభుత్వ విద్యారంగానికి నష్టం వాటిల్లుతుందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ప్రైమరీ పాఠశాల బలోపేతం కోసం చర్చలు జరిపి తెలుగుతో పటు ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టి ప్రభుత్వ రంగ విద్యను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. రేపు జరగబోయేటటువంటి అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 30శాతంనిధులు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మాజీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్, రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంభం కావ్య, రమావత్ లక్ష్మణ్ నాయక్, బుడగ వెంకటేష్, కే. సైదానాయక్, కే.రమేష్, ముసక రవీందర్, హర్షవర్ధన్, స్పందన పాల్గొన్నారు.

కేంద్రం రైతు రుణవిముక్తి పథకం అమలు చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కేంద్ర ప్రభుత్వం రైతు రుణవిముక్తి పథకం వెంటనే అమలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనూ మరియు దేశంలోనూ ఉన్న రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక అప్పుల ఊబిలో కూరుకపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నారు. వారిని కాపాడాల్సిన బాధ్యత పాలక వర్గాందే అన్నారు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం 14 పంటలకు నామమాత్రంగా ఎంఎస్‌పి ధరను ప్రకటించి చేతులు దులుపుకుందన్నారు దీనివల్ల రైతులకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు. మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టి చట్టం చేయాలన్నారు. స్వామినాథన్ కమిషన్ సూచనలను ప్రభుత్వం అమలు చేయాలన్నారు కింపూర్ అమర రైతు కుటుంబాలను కేంద్రం ఆదుకోవాలని అన్నారు కల్తీ విత్తనాల అమ్మే వారిపై వ్యవసాయ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు జక్కుల రమేష్ పొనగుపాటి వాసుదేవరావు మామిడి నరసయ్య జడ వెంకన్న బంటు శ్రీను లింగయ్య సుందరయ్య బి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చరిత్రాత్మకం

- కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్

నవతెలంగాణ-తుంగతుర్తి

ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం చరిత్రాత్మకం అని, భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయలేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నేపర్తి జ్ఞానసుందర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బాపన్బాయ్ తండాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. ఈ మేరకు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసి ఆర్థిక విధ్వంసం సృష్టించినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిందన్నారు. 2018లో కెసిఆర్ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పూర్తిగా అందలేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో లబ్ధి పొందని రైతులకు కూడా 8751 వేలకోట్ల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం అందించిందన్నారు.రైతు భరోసా పై కూడా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుని చెల్లించడం జరుగుతుంది అన్నారు.రుణమాఫీ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే 62814 92368 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని సూచించారు. ఎన్నికలవేళ ఇంటింటికి తిరిగి ఓట్లు అడిగిన విధంగా ఇప్పుడు కూడా ఇంటింటికి వెళ్లి రుణమాఫీ గురించి చెప్పి ప్రతి గ్రామంలో రుణమాఫీ సంబరాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంగమ్మ కమల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించిన సాయిరెడ్డి

- ఉద్యోగ విరమణ అభినందన సభలో ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



ఉత్తమ ఉపాధ్యాయులుగా పనిచేసిన తీకుళ్ల సాయిరెడ్డి విద్యార్థులలో దేశభక్తి భావజాలం పెంపొందించారని మాజీమంత్రి, శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా లో 37 సంవత్సరాల పాటు ఉపాధ్యాయులుగా సేవలు అందించిన తీకుళ్ల సాయిరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా ఆదివారం స్థానిక త్రివేణి ఫంక్షన్ హాల్ నిర్వహించిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. ఆచరించే సిద్ధాంతాలు వేరయినప్పటికి ఒకరి నొకరు గౌరవించే సంప్రదాయం సూర్యాపేట లో ఎల్లప్పుడూ వుంటుందని ఆయన తెలిపారు. తీకుళ్ల సాయి రెడ్డి తన పదవీ విరమణ తరువాత కూడ తాను నమ్మిన బాటలో పయనించి దేశ సేవ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా తీకుళ్ల సాయి రెడ్డి మాట్లాడుతూ తాను ఇంతకాలం జాతీయ వాదంతో పనిచేశానని, ఇక ముందు కూడ సంఘం ఆదేశాల మేరకు ఏ భాధ్యత ఇచ్చినా పనిచేస్తానని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు సాయి రెడ్డి ని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాంచందర్ రావు, మురళీ మనోహర్ రావు, మట్టపల్లి రాధాకృష్ణ, బెల్లంకొండ రామ్మూర్తి,శ్రీకళ రెడ్డి పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కట్‌పల్లి 1993-94 ఎస్ఎస్సి బ్యాచ్‌కి చెందిన తెల్ల శ్రవణ్ కుమార్ ఆకస్మిక మరణం చెందారు. పదవ తరగతి మిత్రులందరు ఆదివారం కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తరాల శ్రీనివాస్, మల్లెబోయిన రామలింగయ్య ఐలయ్య నరసింహ అశోక్ సైదులు శ్రీనివాస్ రెడ్డి లక్ష్మణ్ స్వామి జయమ్మ సునీత సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్‌పై కీలక ప్రకటనతో నిరుద్యోగులకు ఊరట

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మూడు నెలల కాలంలోనే 54 వేల ఉద్యోగాలకు మోక్షం కల్పించామని, త్వరలోనే జాబ్ క్యాలెండర్‌ని ప్రకటిస్తామని, రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క శనివారం కీలక ప్రకటన చేయడంతో నిరుద్యోగులకు కొండంత ఉరట లభించినట్లైంది. ఉద్యోగ ఖాళీలు వెతికి జాబ్ క్యాలెండర్‌ను త్వరలోనే ప్రకటిస్తామని, ఓవర్ లాపింగ్ లేకుండా పోటీ పరీక్షలు నిర్వహిస్తామని, రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసమని, గ్రూప్ 2 అభ్యర్థులతో, డిప్యూటీ సీఎం మల్లు విక్రమార్క సమావేశం నిర్వహించడంతో, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గ్రూప్ టు కొరకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగుల ఆశలు చిగురించినట్టయింది.గత ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేసి ఉంటే లక్షలాది కుటుంబాలు స్థిరపడేవని, సీఎల్పీ నేతగా తాను, టీపీసీసీ అధ్యక్షులుగా రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు నిరుద్యోగులు లేవనెత్తిన అంశాలనే తమ పార్టీ ఎన్నికల ఎజెండాగా చేసుకున్నామని వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎంత త్వరగా ఉద్యోగాలు ఇస్తే అంత మంచిదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ల ఆలస్యం చేస్తే ప్రభుత్వానికే జీతాల భారం తగ్గుతుందని. కానీ తాము అలా ఆలోచించడం లేదు. ఇటీవల నిరుద్యోగ యువత హైదరాబాదులో నిరసన తెలపగా వారి నిరసనపై ఉక్కుపాదం మోపిన ప్రభుత్వం తనపై పడిన మచ్చను తొలగించుకునే ప్రయత్నాన్ని ముమ్మరం చేస్తోంది.కొద్ది రోజుల్లోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికోసం అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించనున్నారని తెలుస్తోంది. అధునాతన టెక్నాలజీతో ద్వారా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోటీ పరీక్షలకు ఉచితంగా ఆన్‌లైన్‌లో శిక్షణ చే ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది.పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చేందుకు దేశంలోనే ఉన్నతమైన సబ్జెక్టు నిపుణులను అందుబాటులోకి తీసుకువస్తున్నారని, హైదరాబాద్ కేంద్రంగా ఆన్‌లైన్‌లో పాఠాలు బోధిస్తారని, ప్రిపేర్ అయ్యేవారు ఆయా కేంద్రాల నుంచి ఆన్‌లైన్‌లోనే ప్రశ్నలు వేయొచ్చని, అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చని, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు ఇకనుంచి అశోక్‌నగర్‌లో ఐదు రూపాయల భోజనంతో ఇబ్బంది పడాల్సిన పనిలేదని, నిరుద్యోగులు చెప్పిన ప్రతి అంశాన్ని సీరియస్‌గా పరిశీలిస్తామని ప్రభుత్వపెద్దలు చెబుతున్నారు. దీంతో నిరుద్యోగులకు, గ్రూప్-2 కు ప్రిపేర్ అయ్యే యువత కలల సహకారం కావాలని కోరుకుందాం.

సంస్కారరహితంగా మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఐలయ్య

- మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

నవతెలంగాణ-భువనగిరి

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాజీ మంత్రి కేటీఆర్‌ను ఉద్దేశించి సంస్కారరహితంగా మాట్లాడుతున్నారని, ఆ భాష మార్చుకోవాలని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత హితవు పలికారు. ఆదివారం భువనగిరి రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు.ప్రభుత్వవిప్ ఐలయ్య విలేకర్ల సమావేశం పెట్టి మాజీ మంత్రి కేటీఆర్‌పై అనుచితవ్యాఖ్యలు, అబద్ధపు మాటలు చెప్పడాన్ని ఖండిస్తున్నట్టు తెలిపారు.ఆయన చదువుకున్నారే కానీ మాటలు మాత్రం సంస్కారరహితంగా మాట్లాడుతున్నారన్నారు.రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ విప్ అనే పదవి కేబినేట్ హోదా గలదని, అలాంటి గౌరవప్రదమైన పదవిలో ఉండి సభ్యత లేని పదాలు వాడడం బాధాకరమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గవర్నర్ దృష్టికి కేటీఆర్ తీసుకెళ్లారని తెలిపారు. ప్రతిపక్ష నేతగా వారి బాధ్యతను నిర్వర్తించడం గొప్ప విషయమన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ప్రజలను సబ్బండవర్గాలను ఒకేతాటిపైకి తీసుకువచ్చిన తెలంగాణ రాష్ట్రం సాధించిన తెలంగాణ జాతిపిత కేసీఆర్‌ను విమర్శించే స్థాయి బీర్ల ఐలయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులకు, ఆ పార్టీ ముఖ్యమంత్రికీ లేదన్నారు.తమ నాయకుడు ఉద్యమ నాయకుడు అయితే రేవంత్‌రెడ్డి దొంగల ముఠా నాయకుడని తీవ్ర విమర్శలు చేశారు.కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక వహించకపోతే రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు కాలేరన్న విషయాన్ని గుర్తు చేశారు. గత ప్రభుత్వమే నోటిఫికేషన్ విడుదల చేసి రాత పరీక్షలతో పాటు ఫలితాలు విడుదల చేసిందన్నారు.వారు కేవలం నియామక పత్రాలు మాత్రమే అందజేశారన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ పి.శంకరయ్య, నాయకులు బిక్కునాయక్, కర్రె వెంకటయ్య తిరుమలేష్, బాలమణి, పల్లా వెంకట్‌రెడ్డి, తోటకూర అనురాధ బీరయ్య పాపట్ల నరహరి, పత్తి వెంకటేష్, పాల్గొన్నారు.